నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శుక్రవారం
29 మార్చి
2024
పేజీలు 9
అమరావతి
గుంటూరు, కృష్ణా

### ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో...
# మీడియా పాత్ర కీలకం




- ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా మీడియా సెంటర్ ఏర్పాటు
- రాష్ట్రంలోనే అత్యధికంగా జిల్లాలో రూ. 3.68 కోట్ల విలువైన సీజర్లు
- సీ విజిల్‌తో పాటు వివిధ మార్గాల ద్వారా వచ్చే ఫిర్యాదులకు సత్వర పరిష్కారం
- జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మార్చి 28, మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆయువుపట్టు అయిన ఎన్నికలను స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించడంలో మీడియా పాత్ర కీలకమని.. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ద్వారా ఎన్నికల సమాచారాన్ని అధికారికంగా అందించడం జరుగుతుందని మిగతా 2లో

## సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించాలి



తాగునీటి సమస్యలు తలెత్తకుండాత్తకుండా చర్య తీసుకోండి

జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆదేశం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** జిల్లాలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వేసవి కాలం దృష్ట్యా జూన్ నెలాఖరు వరకూ తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్

మిగతా 2లో...

## జగన్ ప్రజా కక్షపాతి

టిడ్కో ఇళ్లు నాశనం చేయించిన జగన్ ప్రభుత్వంపై డా. పెమ్మసాని ఆగ్రహం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** 'గృహప్రవేశాలకు సిద్ధంగా ఉన్న టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించకుండా ఆపేసిన జగన్ ప్రజాపక్షపాతి కాదు కక్షపాతి. ఈ ప్రభుత్వానికి ఓట్లు అడిగే హక్కు లేదు.' అని గుంటూరు పార్లమెంటు టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ విమర్శించారు. తెనాలిలోని పూలే కాలనీలో శిథిలావస్థకు చేరిన టిడ్కో ఇళ్లను నియోజకవర్గ కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ తో కలిసి డాక్టర్ పెమ్మసాని గురువారం పరిశీలించారు. పరిశీలన అనంతరం పెమ్మసాని మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస యోజన-ఎన్టీఆర్ గృహకల్ప పథకం కింద కేంద్ర ప్రభుత్వ మిగతా 2లో...



### బీజేపీ పొత్తుతో టీడీపీ కూటమికి
## మైనార్టీలు దూరం

వివరాలు 2లో...

(మొదటిపేజీ తరువాయి)

## సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించాలి



ఎం.వేణుగోపాల్ రెడ్డి త్రాగునీటి సరఫరా పై ఇరిగేషన్, ఆర్ డబ్లు ఎస్, పబ్లిక్ హెల్త్, మున్సిపల్, ఇంజనీరింగ్, పంచాయితీ రాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సమ్మర్ స్టోరేజి ట్యాంకులు అన్నిటినీ పూర్తిగా నీటితో నింపాలని, తాగునీటి పథకాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆర్డబ్ల్యు ఎస్, మున్సిపల్ నీటి సరఫరా విభాగాల అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో పంచాయితీ సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రతిరోజు త్రాగునీటి సరఫరాను పరిశీలిస్తు, త్రాగునీటి సమస్య ఉత్పన్నమయ్యే పరిస్థితులను వారం ముందే గుర్తించి, నివారణకు సంబంధిత శాఖలకు సమాచారం అందించేలా పంచాయితీ, జిల్లా పరిషత్ అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలన్నారు. మంచినీటి ఎద్దడి గల గ్రామాలకు ట్యాంకర్లు ద్వారా ప్రతి రోజు మంచినీటిని సరఫరా చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. బోర్ వెల్స్ సహా ఇతర మంచినీటి సోర్సులకు అవసరమైన మరమ్మత్తులు నిర్వహించి అవన్నీ సమక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నాగార్జున సాగర్ కుడి కెనాల్ ద్వారా త్రాగునీటి చెరువులకు ఎప్రిల్ 8వ తేదీన నీటిని విడుదల చేసే అవకాశం ఉన్నందున కెనాల్ చివర ఉన్న గ్రామాల చెరువులు పూర్తి స్థాయిలో నింపుకునేలా ఇరిగేషన్, ఎన్ ఎస్ కెనాల్, ఆర్ డబ్లు ఎస్, పంచాయితీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కెనాల్ ద్వారా వచ్చే నీటిని వృథా కాకుండా సద్వినియోగం చేసుకోనేందుకు పంట పోలల్లోకి నీరు వెళ్ళకుండా అన్ని షెట్టర్లను ముందస్తుగా మూసివేయటంతో పాటు, నీరు అడ్డంకులు లేకుండా ప్రవహించేందుకు ఏప్రిల్ 5వ తేది నాటికి కెనాల్ ను పూర్తి స్థాయిలో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గుంటూరు, మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ తో పాటు పొన్నూరు, తెనాలి మున్సిపాల్టీలలో త్రాగునీటి సరఫరా పై నిరంతరం అప్రమత్తంగా ఉంటూ డిస్టిబ్యూషన్ లైన్లను పరిశీలించాలన్నారు. పైపులైన్లు లేని ప్రాంతాలకు, శివారు, ఎక్స్ టెన్షన్ ఎరియాలకు ట్యాంకుల ద్వారా సక్రమంగా నీటిని సరఫరా చేయాలన్నారు. మంచినీటి పథకాల మోటర్లు కు విద్యుత్ అంతరాయం లేకుండా సంబంధిత శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వేసవి కాలంలో మంచినీటి సమస్య లేకుండా ప్రత్యమ్నాయ మార్గాలను ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. సమావేశంలో ఆర్ డబ్లు ఎస్ ఎస్ఈ సురేష్, ఇరిగేషన్ ఎస్ఈ ఉమామహేశ్వరరావు, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ ఎస్ఈ శ్రీనివాస్, భూగర్భజలవనరు శాఖ డిప్యూటీ డైరక్టర్ వందనం, సీపీడీసీఎల్ ఎస్ఈ మురళీకృష్ణ యాదవ్, నగరపాలక సంస్థ ఎస్ఈ శ్యాం సుందర్, తెనాలి మున్సిపల్ కమిషనర్ శేషన్న, పొన్నూరు మున్సిపల్ కమిషనర్ నయిమ్ అహ్మద్, సీపీఓ శేషశ్రీ, డీపీఓ శ్రీదేవి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ మోహనరావు, నాగర్జున సాగర్ కెనాల్ ఈఈ మురళీధర్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## జగన్ ప్రజా కక్షపాతి



నిధులతో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు గూడు కల్పించాలనే సంకల్పంతో టిడ్కో ఇళ్లను నిర్మింప చేశారన్నారు. కేవలం చంద్రబాబుకు పేరు వస్తుందనే కక్షతోనే టిడ్కో ఇళ్లను ప్రజలకు ఈ ప్రభుత్వం కేటాయించలేదని ఆయన చెప్పారు. అప్పులు తెచ్చుకొని మరి లబ్ధిదారులు వాటా చెల్లించిన ప్రజలకు ఈ ప్రభుత్వం ఏం సమాధానం చెప్తుందని ఆయన ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వం చెల్లిస్తానన్న లబ్ధిదారుని వాటా రాయితీ అందకపోగా, రుణాలకు వడ్డీలు చెల్లించలేక ప్రజల అవస్థలు పడుతూ, అద్దెలలో మగ్గిపోతున్నారు అని తెలిపారు. అనంతరం నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ విధ్వంసంతో మొదలైన జగన్ ప్రభుత్వం అరాచకాలు నేటికీ కొనసాగుతున్నాయి అన్నారు. ప్రజా వేదిక, అమరావతి, టిడ్కో ఇళ్లు ఇలా వరుసగా కూల్చడం నష్టం కలిగించడమే ధ్యేయంగా జగన్ ప్రభుత్వం పైశాచిక ఆనందం పొందుతుందని తెలిపారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులే ఈ టిడ్కో ఇళ్లల్లో చువ్వలు, గుమ్మాలు పీక్కుని వెళ్లి అమ్ముకున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయని మనోహర్ విమర్శించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

### ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో

# మీడియా పాత్ర కీలకం



(మొదటిపేజీ తరువాయి)

కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. నగరంలోని స్టేట్ గెస్ట్‌హౌస్ ప్రాంగణంలోని జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు.. సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి.విజయ్ కుమార్‌రెడ్డి, పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా, జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి మీడియా సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సెంటర్‌లో మీడియా ప్రతినిధులకు కల్పించిన సౌకర్యాలుబీ పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా గత ఎన్నికలు, ప్రస్తుతం ఓటర్ల వివరాలు, ఈపీ రేషియో, పోలింగ్ స్టేషన్లు, కౌంటింగ్ కేంద్రాలు తదితరాలకు సంబంధించి ప్రదర్శించిన సమాచారాన్ని, ఎన్నికల ప్రక్రియకు సంబంధించి వివిధ మార్గదర్శకాలు, నిబంధనలతో ఈసీఐ రూపొందించిన హ్యాండ్ బుక్స్ స్టాల్‌ను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఈసీఐ షెడ్యూల్ ప్రకారం మే 13న పోలింగ్ జరగనుందని.. పోలింగ్‌కు ముందు, పోలింగ్ రోజున, పోలింగ్ తర్వాత ఈ మూడు దశలకు సంబంధించి జిల్లావ్యాప్త ఎన్నికల సమాచారాన్ని మంచి వాతావరణంలో, చక్కటి ఏర్పాట్లతో కూడిన మీడియా సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు అందించడం జరుగుతుందన్నారు. సిస్టమాటిక్ వోటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) కార్యక్రమాల సమాచారాన్ని కూడా అందించడం జరుగుతుందన్నారు. ఎప్పటికప్పుడు ఈ మీడియా సెంటర్ ఆధ్వర్యంలో మీడియా సమావేశాలు కూడా జరగనున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు.

**రాష్ట్రంలోనే అత్యధికంగా రూ. 3.68 కోట్ల విలువైన సీజర్లు:**

ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా రాష్ట్రంలోనే అత్యధికంగా రూ. 3.68 కోట్ల నగదు, మద్యం, విలువైన లోహాలు తదితరాల సీజర్లు జరిగినట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. ఇందులో ఒక్క నగదే రూ. 1.48 కోట్ల మేర ఉన్నట్లు తెలిపారు. గరికపాడుతో పాటు 11 కీలక పాయింట్లలో పటిష్ట నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ క్రియాశీలంగా పనిచేస్తున్నాయన్నారు. కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ కేంద్రం, ఓటర్ హెల్ప్‌లైన్ 1950, సీ విజిల్, నేషనల్ గ్రీవెన్స్ సర్వీసెస్ పోర్టల్ (ఎన్‌జీఎస్‌పీ) తదితరాల ద్వారా వస్తున్న ఫిర్యాదులను సత్వరం పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఈసారి 85 శాతం ఓటింగ్ నమోదయ్యేలా స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఏప్రిల్ 15వ తేదీ వరకు కూడా కొత్తగా ఓటు నమోదుచేసుకునేందుకు వీలుకల్పించే ఫారం-6లను స్వీకరించి, పరిష్కరించనున్నట్లు తెలిపారు. మీడియా సహకారంతో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ డిల్లీరావు పేర్కొన్నారు.

### మీడియా సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి.విజయ్ కుమార్‌రెడ్డి**

ఎన్నికల నేపథ్యంలో జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మీడియా సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని మీడియా సంస్థల ప్రతినిధులకు రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి.విజయ్ కుమార్‌రెడ్డి సూచించారు. నగరంలోని స్టేట్ గెస్ట్‌హౌస్ ప్రాంగణంలోని జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో గురువారం జరిగిన మీడియా సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి.విజయ్ కుమార్‌రెడ్డి.. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు, పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా, జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పుదోవ పట్టించేలా సమాచార ప్రవాహం పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉందని.. ఎన్నికలకు సంబంధించి కచ్చితమైన సమాచారాన్ని మీడియా ద్వారా ప్రజలకు అందించేందుకు ఈ మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు.. ఇలా వివిధ స్థాయిల్లో అధికారులు అందించిన ధ్రువీకరించిన సమాచారాన్ని ఈ మీడియా సెంటర్‌లో అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. ప్రెస్ కాన్ఫరెన్స్‌లు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. గత ఎన్నికల్లో విజేతల వివరాలు, మెజారిటీ తదితర వివరాలను డిస్‌ప్లే చేయడం జరిగిందన్నారు. ఇంత మంచి వాతావరణంలో మీడియా సెంటర్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ గారు చేసిన కృషి అభినందనీయమని సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి.విజయ్ కుమార్‌రెడ్డి అన్నారు.

# బీజేపీ పొత్తుతో టీడీపీ కూటమికి మైనార్టీల ఓట్లు దూరం

**పొన్నూరు మేజర్ న్యూస్ :** 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఏ విధంగా అయినా గెలవాలని ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ తో పాటు బిజెపి తో పొత్తు పెట్టుకోవడం జరిగింది . ఇక్కడ దాకా బాగానే ఉంది . ఇక్కడి నుంచే టీడీపీకు మైనార్టీలు దూరం అవుతున్నారన్న భయం మొదలైంది. గత ఐదేళు ్లగా అధికారానికి దూరంగా ఉన్న టీడీపీకు ఈ ఎన్నికలు చాలా కీలకంగా మారనున్నాయి. ఈ ఎన్నికల్లో కనక గెలవకపోతే ఇక టీడీపీయే కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉందని టీడీపీఅధినేత చంద్రబాబు గ్రహించారు. దీంతో ఏ విధంగా అయినా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్ను ఓడించాలని జనసేన బిజెపితో పొత్తు పెట్టుకున్నారు. విభజన అనంతరం ఆంధ్ర రాష్ట్రంలో ఖాతా కూడా తెరవని బిజెపికి పొత్తు ద్వారా ఏ విధంగా అయినా ఆంధ్రప్రదేశ్లో ఖాతా కూడా తెరవాలని ఉవిళ్లూరుతున్న సమయంలో నడి సముద్రంలో కనిపించిన నావలాగా తెలుగుదేశం పార్టీ పొత్తుకు ముందుకు రావడంతో ఓకే చెప్పిన బిజెపి ఆంధ్ర రాష్ట్రంలోను తమ సత్తా చాటాలని ఆశలు పెట్టుకుంది. ఈ నిర్ణయం బిజెపికి సరైనదే అయినా తెలుగుదేశం పార్టీకి ఇది శరాఘాతంగా మారనుంది. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వంలో ఇప్పటికే రెండుసార్లు అధికారం లో ఉన్న బిజెపికి భారతదేశంలో అనేక కొత్త చట్టాలను తీసుకురావడం ద్వారా ముస్లింల మైనార్టీల హక్కులను కాలరాసేందుకు ఎన్ఆర్సి, సిఏఏ వంటి నల్ల చట్టాలను తీసుకురావడం జరిగింది. దీంతో ఆగ్రహించిన మైనార్టీలు ముస్లింలు అనేక ఉద్యమాలు చేపట్టడంతో పాటు కరోనా మహమ్మారి రావటంతో వెనక్కి తగ్గిన బిజెపి తిరిగి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి నల్ల చట్టాలను అమలు చేసేందుకు సన్నద్ధమవుతుందనటంలో ఎటువంటి సందేహం లేదు. విషయాన్ని అర్థం చేసుకున్న ఆంధ్ర రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలు బిజెపితో జత కట్టిన తెలుగుదేశం పార్టీ కు ఓటేసేందుకు వెనకాడుతున్నారన్న వాదన వినపడుతుంది. దీనికి తోడు ముస్లింలకు వైయస్సార్ కల్పించిన నాలుగు శాతం రిజర్వేషన్లు సైతం తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత ఎత్తేస్తారన్న సందేహం కూడా వారికి లేకపోలేదు. ఇదిలా ఉండగా రాష్ట్రవ్యాప్తంగా 175 సీట్లు అసెంబ్లీకి ఉండగా వాటిలో తెలుగుదేశం పార్టీ రెండు సీట్లు మాత్రమే ముస్లిం మైనార్టీల కు కేటాయించగా వైయస్సార్ పార్టీ ఏడుగురిని అసెంబ్లీకి పోటీలో నిలపడంతో ముస్లిం మైనార్టీలు ఎక్కువగా వైఎస్ఆర్ సీపీకే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తుంది. విషయాన్ని అర్థం చేసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు పరిస్థితిని చక్కబట్టేందుకు ఆపసోపాలు పడుతున్నారు. 30% పైగా ఉన్న ముస్లిం మైనార్టీ ఓట్లను తమ వైపు తిప్పుకునేందుకు ముస్లిం మైనార్టీలు నివసించే ప్రాంతాలలో ఆత్మీయ సమ్మేళనాలు ,సమావేశాలు ఏర్పాటు చేస్తూ బిజెపితో కలిసినప్పటికీ అది ప్రభుత్వం పైపు ఉన్నప్పటికి అది ప్రభుత్వ వ్యతిరేకత ఓటు చీలకుండా ఉండేందుకు మాత్రమేనని నచ్చచెప్పుతూ, మన రాష్ట్రంలో ఎన్ ఆర్ ,సి సి ఏ వంటి నల్ల చట్టాల అమలకు తాము సైతం ఒప్పుకోమంటూ ముస్లింలకు హామీలు ఇస్తున్నారు. తాము అధికారంలోకి వస్తే ముస్లింలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామంటూ హామీలు ఇస్తున్నారు. అయినప్పటికీ వీటన్నిటిని ముస్లిం మైనార్టీలు నమ్మే పరిస్థితిలో వారిపై నమ్మకం మిలియన్ డాలర్ల ప్రశ్న గానే మిగిలిపోయింది. నల్ల చట్టాలు అమలు జరిగితే తమ ఉనికికే ప్రశ్నార్థకం అవుతుందని బిజెపితో కలిసిన టిడిపికి ఓటేసేందుకు సందేహిస్తున్నారనటంలో ఎటువంటి సందేహం లేదు. టిడిపికి ఓటేస్తే బిజెపికి వేసినట్లే అని వారు భావిస్తున్నారు. ఏది ఏమైనా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపుకు ముస్లిం మైనార్టీల ఓట్లు కీలకంగా కావడంతో రాజకీయ పార్టీలు వారి ప్రసన్నం కోసం ఆపసోపాలు పడుతున్నారు. వారు ఎవరి వైపు మొగ్గుచూపితే ఆ పార్టీల గెలుపు ఖాయం అవుతుందన్న ధీమాతో రాజకీయ పార్టీలు తమకే అండగా ఉంటారని ఎవరికి వారు లెక్కలు వేసుకుంటున్నారు. గత ప్రభుత్వం ఏర్పాటులో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ఓట్లే కీలకంగా మారడంతో 175 కు 151 స్థానాల్లో గెలుపొంది వైఎస్ఆర్సిపి విజయ డంకా మోగించడంలో కీలకంగా మారింది. ఇప్పుడు కూడా బిజెపితో తెలుగుదేశం కూటమి కట్టడంతో మైనార్టీలు ఎస్సీలు వైయస్ఆర్సీపీకు ఓటు వేస్తారని వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గట్టిగా నమ్ముతుంది. ఇదే జరిగితే వైయస్సార్ పార్టీ తిరిగి అధికారం చేపట్టడం సునయాసంగా మారుతుంది. దీంతో ముస్లిం మైనార్టీలు ఎవరికి అండ గా నిలుస్తారనేది ఎన్నికల దాకా వేచి చూడాల్సిందే....

# ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్తుడి ఆటలకు చెక్





**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** అంతర్ జిల్లాలలో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్తుడి తోట్లవల్లూరు పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. నిందితుని వద్ద 20 లక్షల విలువైన 37 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. కృష్ణా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి విలేకరుల సమావేశంలో సమావేశంలో మాట్లాడుతూ విలాసాలకు అలవాటు పడి సులభ సంపాదన మోజులో అంతర్ జిల్లాలలో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతూ వాటిని విక్రయిస్తున్న ముఠాను తోట్ల వల్లూరు పోలీసులు చాకచక్యంగా అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి సుమారు 20 లక్షల విలువ చేసే 37 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు అన్నారు. నేరస్తుర వద్ద నుండి స్వాధీనం చేసుకున్న 37 ద్విచక్ర వాహనాలకు సంబంధించి 31 కేసులు నమోదు కాగా, మిగిలిన మోటార్ సైకిల్ లకు సంబంధించి పూర్తి విచారణ కొనసాగుతుంది. అరెస్టు చేసిన ముద్దాయిని రిమాండ్ నిమిత్తం ఉయ్యూరు లోని 10వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడం జరిగింది. ఈ కేసుకు సంబంధించిన విచారణ పూర్తిపారదర్శకంగా జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ కేసు ఛేదించడానికి కృషి చేసిన ప్రతి ఒక్క సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డులను అందజేయడం జరిగింది. నేరస్థుడు ఎంత తెలివిగా నేరం చేసినప్పటికీ పోలీసువారి డేగ కంటి చూపు నుండి తప్పించుకోవడం అసాధ్యమని, నేరస్తుడు ఎంతటి వాడైనా చట్టం ముందు తలవంచాల్సిందేనని ఎస్పీ హెచ్చరించారు.

## ఎన్నికల మోడల్ కోడ్ పై ఆర్డీవో సమీక్ష



**నందిగామ, మార్చ్ 28, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి రెవెన్యూ డివిజనల్ అధికారి అయిన ఏ రవీంద్ర రావు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశం నంద మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీమ్స్ వారి పరిధిలో మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ ను ఎటువంటి ఉల్లంఘనలు జర గకుండా, వారి యొక్క పరిధిలో ఎక్కడా రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రచారాలు గానీ, సమావేశాలు గానీ అనుమతులు లేకుండా జరప కూడదని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాల్సిందిగా ఆదేశించారు. అదేవిధంగా వాలంటీ ర్లు ఎక్కడా కూడా రాజకీయ పార్టీలకు గానీ, వ్యక్తులకు గానీ కలిసి మద్దతు తెల పకుండా చూడ వలసినదిగా ఆదేశించియున్నారు. ఒకవేళ అటువం టి నియమ నిభందనలు ఉల్లంఘించిన యెడల వారిపైన ఎన్నికల నియామవళి ప్రకారం చర్యలు తీసుకొనవలసినదిగా ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్, నందిగామ, చందర్లపాడు, వీరుల్లపాడు, కంచికచర్ల మండలాలకు సంబంధించిన మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి రామాలయ ప్రతిష్ట మహోత్సవం

**కంచికచర్ల మార్చి 28 మేజర్ న్యూస్ :** జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ రామ నామంతో స్థానిక రామాలయ ప్రాంగణం మారు మోగింది.గత 4 రోజుల గా శాస్త్రోక్తంగా వేద పండితులు వేద మంత్రోచ్చారణ మరియు మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమములు విశేషంగా జరిగాయి. గురువారం ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు. శ్రీ సీతారామాంజనేయ స్వామి, శ్రీ రాజ్యలక్ష్మి దేవి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్ల విగ్రహాల ప్రతిష్ట జీవ ధ్వజ,విమాన శిఖర, రాజ గోపుర ప్రతిష్ట మహోత్సవం ఉదయం 9 గంటల 41 నిమిషానికి శాస్త్రవేత్తంగా జరిపారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొని స్వామివారి కి పూజలు నిర్వహించారు.భక్తులు వేలాదిగా ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ ప్రతిష్ట సందర్భంగా భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనే భక్తులకు, ప్రజలకు రాకపోకల అంతరాయం లేకుండా సిఐ చంద్రశేఖర రావు సారధ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు జరిగాయి. ఎస్ఐ సుబ్రహ్మణ్యం ట్రాఫిక్‌కి అంతరాయం లేకుండా భక్తులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసిన పోలీసు వారికి ఆలయ కమిటీ వారు కృతజ్ఞతలు తెలిపారు..

## సౌమ్యకు శుభాకాంక్షలు తెలిపిన ఎం ఎన్ రావు



**నందిగామ, మార్చి 28, మేజర్ న్యూస్:** నియోజకవర్గ టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య ని కాంట్రాక్టర్, బిసి సంక్షేమ సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మనబోతుల నరసింహారావు (ఎం ఎన్ రావు) కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో నరసింహారావు ఎల్లో ముఖ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఇకమీదట పూర్తిగా క్రియాశీల రాజకీయాల్లో ఉండి తంగిరాల సౌమ్య గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మనబోతుల శ్రీరాము తదితరులు పాల్గొన్నారు.



## నందిగామ బార్ అసోసియేషన్ ఎన్నిక

**నందిగామ, మార్చి 28, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ వారి ఆదేశాల మేరకు, ఎన్టీఆర్ జిల్లా, నందిగామ బార్ అసోసియేషన్ ఎలక్షన్ ఆఫీసర్ నండ్రు శ్రీరామ్మూర్తి అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ దర్శి అర్జున ఆధ్వర్యంలో 2024 – 2025 వ సంవత్సరానికి గాను, ఎన్నిక నిర్వహించారు. నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా నండ్రు బాబు విద్యాసాగర్, ఉపాధ్యక్షులుగా కురగంటి కృష్ణంరాజు, సెక్రటరీగా అద్దంకి మణిబాబు, ఎక్కిరాల హనుమంతరావు, ట్రెజరర్ గా చాట్రగడ్డ రవికుమార్, లైబ్రేరియన్ గా ఆనందం విజయ భాస్కర్, స్పోర్ట్స్, కల్చరర్ గా గుగులోత్ రామారావు, లేడీస్ రిప్రజెంటేటివ్‌గా కురగంటి ప్రవీణ పై వారందరూ నందిగామ బార్ అసోసియేషన్ 2024 టు 2025 నూతన కార్యవర్గం సభ్యులుగా ఎన్నికైనట్లు ఎలక్షన్ ఆఫీసర్స్ తెలిపారు.

## నేడే తాడేపల్లికి తరలిరండి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఘంటశాల మండలం తాడేపల్లిలో జరిగే నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా నారా భువనేశ్వరి విచ్చేస్తున్నారని నియోజకవర్గం నుండి ఆ పార్టీ నేతలు పెద్ద ఎత్తున తరలిరావాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయ ప్రతినిధి గురువారం విలేకరులకు తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక ఘంటశాల మండలం తాడేపల్లి గ్రామంలోని కోడాలి సుధాకర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్త గుండె పోటుతో మరణించగా, పరామర్శించేందుకు శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా నారా భువనేశ్వరి పరామర్శించేందుకు విచ్చేస్తున్నారని వీరితో పాటుగా కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ ఇన్‌చార్జులు రానున్న సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, తెలుగు మహిళ నాయకులు, వీరమహిళలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలిరావాలని వాహనాలకు ఏ విధమైన జెండాలు కట్టకుండా ర్యాలీగా రాకుండా విడివిడిగా వచ్చి జయప్రదం చేయాలన్నారు.

## అందుబాటులోకి కొత్త విక్స్ రోల్-ఆన్




**విజయవాడ మేజర్ న్యూస్ :** 125 ఏళ్లకు పైగా శక్తివంతమైన ఉపశమనం, సంరక్షణ వారసత్వాన్ని కలిగిన విక్స్.. దగ్గు, జలుబులకు ప్రపంచ నంబర్ వన్ బ్రాండ్ ఔషధంగా గుర్తింపు దక్కించుకుంది. ఈ బ్రాండ్, తలనొప్పి నుంచి వేగవంతమైన ఉపశమనానికి న్యూ విక్స్ రోల్-ఆన్‌ను విడుదల చేశామని ప్రకటించింది. నిద్రలేమి సమస్యను పరిష్కరించేందుకు, ఆవిరి పట్టేందుకు ఉపయోగపడే క్యాప్సూల్స్ న్యూ విక్స్ వాపోరబ్ స్టీమ్ పాడ్స్‌ను ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసిన అనంతరం, గత 12 నెలల్లో భారతదేశంలో బ్రాండ్‌కు ఇది 3వ ఆవిష్కరణ అని పీ అండ్ జీ ఇండియా కన్స్యూమర్ హెల్త్‌కేర్ కేటగిరీ లీడర్ సాహిల్ సేథి పేర్కొన్నారు.

## ఏవోఐలో విజయవంతంగా ఎస్ఆర్ఎస్ ఏవీ మాల్ఫార్మేషన్ చికిత్స



**విజయవాడ మేజర్ న్యూస్ :** మెదడులోని ఎడమ ఫ్రంటల్ లోబ్‌లో ఆర్టెరియోవీనస్ మాల్ఫార్మేషన్‌తో బాధపడుతున్న 52 ఏళ్ల పురుషునికి మంగళగిరిలోని అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ (ఏవోఐ)లో విజయవంతంగా చికిత్స అందించారు. రక్త నాళాలు అసాధారణంగా చిక్కుముడి పడటాన్ని ఏవీ వైకల్యంగా పేర్కొంటారు. అత్యాధునిక న్యూరో ఆంకాలజికల్ చికిత్సావకాశాలలో ముఖ్యమైన మైలురాయిగా నిలిచిన అత్యాధునిక హాల్సియాన్ సిస్టమ్‌ని ఉపయోగించి రోగి స్టీరియోటాక్టిక్ రేడియోసర్జరీ (ఎస్ఆర్ఎస్) నిర్వహించారు. ఏవోఐలోని రేడియేషన్ ఆంకాలజిస్టుల నేతృత్వంలోని మల్టీడిసిప్లినరీ బృందం కస్టమైజ్డ్ చికిత్స ప్రణాళికను రూపొందించింది. హాల్సియాన్ సిస్టమ్ యొక్క అధునాతన సామర్థ్యాలను ఉపయోగించి, చికిత్సను పూర్తి చేసింది. ఏవోఐ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎస్ మణికుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఏవీ వైకల్యాల చికిత్స కోసం ఎస్ఆర్ఎస్ ఉపయోగించి విజయవంతమైన ఫలితాలను సాధించడం పట్ల సంతోషిస్తున్నామన్నారు. ఈ విధానం రోగులకు అద్భుతమైన ఖచ్చితత్వం, సమర్థతతో, తక్కువ ఇన్వాసివ్ చికిత్స ఎంపికను అందిస్తుందని, చివరికి వారి జీవిత నాణ్యతను మెరుగుపరుస్తుందని పేర్కొన్నారు.

## అత్యాధునిక సోలార్ ప్యానెల్ తయారీ ఫ్యాక్టరీని ప్రారంభించిన ల్యుమినస్



**విజయవాడ మేజర్ న్యూస్ :** సస్టైనబిలిటీ, సౌర శక్తి ప్రయత్నాలను బలోపేతం చేయడంలో భారీ ముందడుగు వేస్తూ, భారతదేశంలోని ప్రముఖ ఎనర్జీ సొల్యూషన్స్ కంపెనీ లుమినస్ పవర్ టెక్నాలజీస్, ఉత్తరాఖండ్‌లోని రుద్రా పూర్‌లో పరిశ్రమలోనే మొదటి సోలార్ ప్యానల్ ఫ్యాక్టరీని ప్రారంభించింది. సోలార్ ప్యానల్ తయారీలో తాజా పురోగతులతో కూడిన ఈ సదుపాయం అత్యాధునిక సాంకేతికత, గరిష్ట సామర్థ్యాన్ని, కనిష్ట పర్యావరణ ప్రభావాన్ని నిర్ధారించడానికి రూపొందించబడిన మౌలిక సదుపాయాలను కలిగి ఉంది. లుమినస్ పవర్ టెక్నాలజీస్ సీఈఓ అండ్ ఎండి ప్రీతి బజాజ్, ఇంటర్నేష నల్ ఆపరేషన్స్, ష్నైడర్ ఎలక్ట్రిక్ ఎగ్జిక్యూటివ్ విపి, లుమినస్ బోర్డ్ ఛైర్మన్ మనీష్ పంత్లతో కలిసి లెజెండరీ క్రికెటర్, ల్యుమినస్ బ్రాండ్ అంబాసిడర్ సచిన్ టెండూల్కర్ దీనిని ప్రారంభించారు.

## అరాచక పాలనకు ముగింపునకు సమయం వచ్చేసింది



**నందిగామ, మార్చి 28, మేజర్ న్యూస్ :** పట్టణం లోని కాకాని నగర్ నందు పట్టణ తెదేపా కౌన్సిలర్లు, తెదేపా నేతలతో కలిసి ఎన్డీఏ కూటమి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య చేజర్ల శ్రీనివాస రావు ఆధ్వర్యంలో 30 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి విచ్చేయగా వారిని వారి కార్యాలయంలో పార్టీ కండువా కట్టి కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు కాగానే 4000 రూపాయల పెన్షన్ పై తొలి సంతకం వైసిపి హయంలో అభివృద్ధి లేదు పరిశ్రమలు, యువతకు ఉపాధి లేక రాష్ట్ర యువత భవిత పూర్తిగా అంధకారంలోకి వెళ్లిపోయింది.రానున్న ఎన్డీఏ ప్రభుత్వంలో నారా చంద్రబాబునాయుడు యువతకు పూర్తిస్థాయిలో ఉద్యోగాలు కల్పించి డీఎస్సీ ని కూడా ప్రకటిస్తారు.రాష్ట్ర ప్రజానీకం ఓటు అనే ఆయుధంతో మే 13న జరగనున్న ఎన్నికలలో వైసిపి పార్టీని కూకటివేళ్ళతో సహా పేకలిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ సేవే... మాధవ సేవగా నమ్మిని వ్యక్తి టీ.ఎస్.ఆర్







## సంపాదనలో ఎంతో కొంత సాయం చేసే వ్యక్తి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మానవ సేవే మాధవ సేవగా నమ్మి తన సంపాదనలో కొంత సాయం చేస్తూ 17 ఏళ్ళుగా నిస్వార్ధ ప్రజా సేవలో నిమగ్నమైయ్యారు. కృష్ణాజిల్లా కోడూరు మండలం, కోడూరు గ్రామ పంచాయితీలో ఓ బిసి సామాజిక వర్గం కటిక పేదరికంలో పుట్టిన తిరుపతి శ్రీనివాసరావు (టిఎస్ఆర్). తన చిన్ననాటి నుంచే కష్టపడి అంచలంచెలుగా ఎదిగి ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్‌గా గుర్తింపు పొందారు. పేదరికంపై స్వయ అనుభవం కలిగిన టిఎస్ఆర్ తాను పడిన కష్టాన్ని, బాధలను ఎన్నడూ మర్చిపోలేదు. తన చిన్నతనం నుండే నలుగురికి ఉపయోగపడుతూ మంచి వ్యక్తిగా, సామాజికంగా, ఆర్ధికంగా ఉన్నత స్ధాయికి ఎదిగారు. ఎంత ఎత్తుకు ఎదిగినా తన గ్రామం, తన చుట్టు ప్రక్కల ప్రాంత ప్రజల కష్ట సుఖాలు తెలుసుకుంటూ వారికి సహాయపడే మంచి వ్యక్తిగా పేరు ఘట్టించిన వ్యక్తి టి.ఎస్.ఆర్. క్రైస్తవ మతం నమ్ముకుని ఏసుక్రీస్తు చెప్పిన తన వలె తన పొరుగు వారిని ప్రేమించు అనే నియమానికి కట్టుబడి నడుచుకోవడమే ఆయన అభిమతం. అంతే కాదు ఇతర మతాల వారిని ప్రేమతో ఆదరిస్తూ... వారి పట్ల కూడా సేవా భావాన్ని కనబరచడం అతని ప్రత్యేకత. క్రైస్తవ విశ్వాసులకు అండగా ఉంటూనే రామాలయ నిర్మాణానికి 25 లక్షల ఆర్ధిక సహకారం ఇచ్చి హిందువులకు, హిందు దేవాలయాల నిర్మాణానికి కృషి చేసిన ఆదర్శ భావం కలిగిన వ్యక్తి టిఎస్ఆర్. తమ స్వార్ధం తప్ప ఎదుటివారి కష్టాలను పట్టించుకోని ఈ రోజుల్లో అట్టడుగు వర్గం నుంచి ఎదిగి అందరి పట్ల ప్రేమ, ఆప్యాయతలు కనబరుస్తూ వారి సమస్యలకు స్పందిస్తూ ఆర్ధిక భరోసా కల్పించే తిరుపతి శ్రీనివాసరావు లాంటి వ్యక్తులు ప్రజాసేవలోనికి రావాలని ఈ ప్రాంత వాసులు ఎంత గానో ఎదురుచూస్తున్నారు. దివిసీమలో అనేక విపత్తులు సంభవించినప్పుడు నాకెందుకులే అనుకోకుండా ముందుండి సేవా కార్యక్రమాలు నిర్వహించే వ్యక్తిగా మంచి గుర్తింపు ఉంది. ఇటీవల కరోనా మహమ్మారి విలయతాండవం చేసినప్పుడు ప్రజలు ఆకలితో అలమటించకుండా నిత్యం ఆహార పదార్ధాలు అందించిన వ్యక్తి. కరోనా వైరస్ రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునేందుకు డాక్టర్లు సూచించిన మందులు, మిటమిన్ టాబ్లెట్స్ స్వచ్ఛందంగా ప్రజలకు అందించిన వ్యక్తి. క్రిస్మస్ వస్తే తన కుటుంబం మాత్రమే పండుగ చేసుకోవడం కాకుండా నియోజకవర్గంలోని సుమారు 10, 15 వేల మందితో కలిసి పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించుకునే గొప్ప ఆలోచన కలిగిన వ్యక్తి. ఇతర మతాలకు, కులాలకు కూడా ఏ మాత్రం తగ్గకుండా అన్ని రకాలుగా సహకరించే వ్యక్తిగా అన్ని వర్గాల వారు ఆదరించి అభిమానించే అతి కొద్ది మందిలో ఒకరు తిరుపతి శ్రీనివాసరావు.

అవనిగడ్డ నియోజకవర్గంలో ఇప్పుడు ఏ నోట విన్న ఇలాంటి సేవా భావం అందరి పట్ల ఒకే భావన కలిగిన వ్యక్తులు తమకు రాజకీయ నేతలుగా కావాలని చర్చించుకోవడంలో తిరుపతి శ్రీనివాసరావు ఓ మైలురాయిగా ఆ చర్యల్లో నిలుస్తున్నారు. ఇటివల వేసవి తాపాన్ని అధిగమించడానికి బాటసారులు త్రాగునీటి సమస్యకు గురికాకుండా ఉండటానికి ఆరు మండలాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసి దాహార్తిని తీర్చడానికి ముందుకు వచ్చిన సందర్భంలో ఆయన సన్నిహితులు రాష్ట్ర బిసి సంఘం అధ్యక్షులు శౌంటి నాగరాజు. తిరుపతి శ్రీనివాసరావు లాంటి వ్యక్తులు రాజకీయాల్లోకి వస్తే ప్రజలకు మరింత సేవ చేస్తారని, వారిని రాజకీయాల్లోకి రావాల్సిందిగా కోరడంతో ప్రజాసేవ చేయడానికి తాను ఏ రంగంలోకైనా దిగుతానని ప్రకటించడం అవనిగడ్డ నియోజకవర్గంలో చర్చనీయాంశం అయ్యింది. దివిసీమలో నిరంతం ప్రజాసమస్యల పట్ల స్పందించే నేతల్లో ఒకరైన దోవా గోవర్ధన్ ఆయన ప్రకటనను స్వాగతిస్తూ బిసి సామాజిక వర్గం నుంచి మంచి వ్యక్తిగా పేరున్న తిరుపతి శ్రీనివాసరావు రాజకీయాల్లోకి వస్తే ఆయన గెలుపుకి కృషి చేస్తామని ప్రకటించారు. అదే బాటలో మరికొంత మంది ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనారిటీ వర్గాల నేతలు ఓ సమావేశం ఏర్పాటు చేసి ఆయనను రాజకీయాల్లోకి రావాల్సిందిగా ఆహ్వానించడం గమనార్హం. సుదీర్ఘ అవనిగడ్డ రాజకీయ చరిత్రలో ఇతర సామాజిక వర్గాలు బయటకు వచ్చి రాజ్యాధికార ఆలోచన చేయడం ప్రస్తుత పరిస్థితిలో ఆ సామాజిక వర్గాల పట్ల ప్రధాన రాజకీయ పార్టీలు ఆలోచనలు చేస్తున్నాయి.

## 4,88,590 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** 2023-24 ఖరీఫ్ పంట కాలంలో కృష్ణా జిల్లాలో ఇప్పటివరకు 55,562 మంది రైతుల నుండి రు.1070.07 కోట్ల విలువైన 4,88,590 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఒక ప్రకట నలో తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఈనెలాఖరు వరకు రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈనెల 31వ తేదీ నాటికి వాటిని మూసివేయడం జరుగుతుందని తెలిపారు. కావున జిల్లాలోని రైతులందరూ తాము పండించిన ధాన్యం ఈ నెలాఖరులోగా ధాన్యం కొను గోలు కేంద్రాల ద్వారా విక్రయించవచ్చని, ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జాయింట్ కలెక్టర్ రైతులకు సూచించారు.

## పాండురంగారావు పార్థివ దేహానికి ఘన నివాళి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** చిన్నకరగ్రహారంలో అనారోగ్యం కారణం చేత మృతి చెందిన జన సైనికుడు వన్నెం రెడ్డి పాండురంగారావు పార్థివ దేహానికి జనసేన పార్టీ ఇంచార్జి బండి రామకృష్ణ, జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, జనసేన పార్టీ నాయకులు మహమ్మద్ సమీర్, మణి బాబు, తోట భాస్కర్, శాయన శివ, పవన్ పృద్వి శ్రీకాంత్ నాగరాజు తదితరులు జనసేన పతాకాన్ని కప్పి ఘనంగా నివాళులర్పించారు.

## గెలుపొందిన బూరగడ్డకి అభినందనలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం న్యాయవాద సంఘ అధ్యక్ష ఎన్నికలలో ప్రముఖ సీనియర్ న్యాయవాది బూరగడ్డ అశోక్ కుమార్ ప్రత్యర్ధి మాదివాడ వెంకట నరసింహారావు పై 82 ఓట్ల ఆదిక్యంతో గెలుపొందారు. ఈ ఎన్నికలలో మొత్తం పోలైన ఓట్లు 256. బూరగడ్డ అశోక్ కుమార్ కి పోలైన ఓట్లు 163, మాదివాడ వెంకట నరసింహారావు కి పోలైన ఓట్లు 81, నోట 10 చల్లనివి 2. ఎలక్షన్ కమిషనర్ గా వింజమూరు శివరాం ఎన్నికలను పరిరక్షించారు. గెలుపొందిన బూరగడ్డ అశోక్ కుమార్ ని పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులు కోర్టు సిబ్బంది అభినందించారు.



## దివ్యాంగుల పట్ల మానవత్వం కలిగి ఉండాలి

**గన్నవరం, మార్చి 28, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలం దావాజిగూడెంలో ఉన్న హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రాన్ని గురువారం ఉమ్మడి కృష్ణా జిల్లా దివ్యాంగుల వయో వృద్ధుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కామరాజ్ సందర్శించి దివ్యాంగుల చేస్తున్న సేవలు వివరాలు తెలుసుకొని స్పందన బాలలు తయారు చేసిన ఆర్టికల్స్ ను పరిశీలన చేసారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ కామరాజ్ మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరూ మానవత్వం కలిగి ఉండాలని అప్పుడే మంచి సమాజం నిర్మించబడుతుందని ఆయన అన్నారు. స్పందన మానసిక వికాస కేంద్రం లో దివ్యాంగులకు ఉచితంగా విద్యా వైద్య రవాణా భోజన సౌకర్యాలు అందించడం ఎంతో ప్రశంసనీయమని ఆయన అన్నారు. సమాజానికి మరిన్ని సేవాకార్యక్రమాలు చెయ్యడానికి హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ లాంటి స్వచ్ఛంద సంస్థలు మరిన్ని రావాలని కామరాజ్ తెలిపారు. నిరంతరం దివ్యాంగుల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తున్న సంస్థ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ ను, సెక్రెటరీ రజిత వెంకట్ ను అసిస్టెంట్ డైరెక్టర్ ప్రశంసించారు. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో కరోనా క్లిష్టమైన పరిస్థితులలో సామాజిక బాధ్యతతో వేలాదిమంది వయో వృద్దులకు, ట్రాన్స్ జండర్స్‌కు చేసిన సేవలు అద్భుతమని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగులకు ఇస్తున్న పథకాలు పై, వికలత్వ నివారణపై అవగాహన కల్పించేందుకు హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ కృషి అమూల్యమని అలాగే దివ్యాంగుల సదరణ్ సర్టిఫికేట్ తీసుకోవడం లో గైడ్ చెయ్యడం వంటి కార్యక్రమాలు చేస్తున్నారని అయన తెలిపారు. భవిష్యత్తులో దివ్యాంగులకు మరిన్ని సేవలు చేసి ప్రజలు మన్ననలు పొందాలని అసిస్టెంట్ డైరెక్టర్ కామరాజ్ తెలిపారు. అనంతరం హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో అసిస్టెంట్ డైరెక్టర్ కామరాజ్ కి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్పందన సిబ్బంది బండి కిషోర్ కుమార్, బావిశెట్టి ప్రదీప్ సుభాషిణి, భవాని, ధనంజయ్, నాగీనా పూజిత, సునీత, జయంతి తదితరులు పాల్గొన్నారు.

## మండలికే సీటు కేటాయించాలని దళిత సంఘాల డిమాండ్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అసెంబ్లీ అభ్యర్ధిగా మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ కే సీటు కేటాయించాలని కోరుతూ అవనిగడ్డ నియోజకవర్గ దళిత సంఘ నేతలు డిమాండ్ చేశారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవనిగడ్డ నియోజకవర్గంలో గత ఐదేళ్లుగా బడుగు బలహీన వర్గాలను ఓట్లు గా వాడుకుని వారి సమస్యలను గాలికి వదిలేసిన స్థానిక అధికార పార్టీపై పోరాడిన వ్యక్తి మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం అధిష్టానం పోటీ చేయవద్దు అని చెప్పినప్పటికీ, అధికార పార్టీపై పోరాడి గెలిచిన దళిత సర్పంచ్ లను స్థానిక ఎమ్మెల్యే ఇబ్బందులకు గురి చేసినప్పుడు వారికి అండగా నిలిచిన వ్యక్తి మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. చింతలమడ గ్రామస్తులకు కాసానగరం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు చనిపోయి 18 మందికి తీవ్ర గాయాలు అయిన పెద్ద దుర్ఘటనలో ప్రభుత్వం వారికి ఏ న్యాయం చేయకపోవడంతో బాధితుల తరుపున న్యాయం కోసం దళిత సంఘాలతో కలిసి సుదీర్ఘకాలం పోరాడి న్యాయం జరిగేలా చేసిన ఘనత మండలి బుద్ధప్రసాద్ కే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితుల హక్కులను కాలరాసి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దుర్వినియోగం చేస్తూ, దళితులను చంపిన వారికి ఉన్నత పదవులు ఇస్తూ వారికి అన్యాయం చేస్తుంటే, వారి విధానాలు వ్యతిరేకించిన దళిత నేతలను ప్రభుత్వం ఇబ్బంది పెట్టినప్పుడు వారికి అండగా నిలిచిన మండలి బుద్ధ ప్రసాద్ ను అవనిగడ్డ అసెంబ్లీ నుంచి గెలిపించి తమ అభిమానాన్ని చాటుకుంటామని, తమకు ఎంతో అండగా నిలిచే మండలి బుద్ధప్రసాద్ కే అవనిగడ్డ అసెంబ్లీ సీటు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు దిరిశం వెంకట్రావ్, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మద్దూరి కాంతారావు, టి ఎన్ ఎస్ ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు మంచాల మహేంద్ర కుమార రాజా, అవనిగడ్డ మండల ప్రధాన కార్యదర్శి కర్రా సుధాకర్, పెదపాలెం సర్పంచ్ దున్నా రాజేష్, పెదప్రోలు సర్పంచ్ పొలిమెట్ల ఏసుబాబు, తుంగలవారిపాలెం మాజీ సర్పంచ్ దోవారి శ్రీనివాసరావు, టిఎన్ఎస్ఎఫ్ సభ్యులు తండు గంగాధర్ పాల్గొన్నారు.

# వైయస్ జగన్ పాలనలోనే ఎస్టీలకు న్యాయం జరుగుతుంది







## మంగళగిరి శాసనసభ్యులు, పొన్నూరు నియోజకవర్గ పరిశీలకులు ఆళ్ల రామకృష్ణారెడ్డి

పొన్నూరు మేజర్ న్యూస్ : వైయస్సార్ పార్టీ ఎస్టీల అభ్యున్నతికి కట్టుబడి పని చేస్తుందనిమంగళగిరి శాసనసభ్యులు ,పొన్నూరు ఇన్చార్జి ఆళ్ల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.పొన్నూరు పట్టణం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పొన్నూరు నియోజకవర్గం ఎస్.టి (యానాది) సంఘాల ఆత్మీయ సమావేశం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పొన్నూరు నియోజకవర్గ పరిశీలికులు మరియు మంగళగిరి శాసనసభ్యులు శ్రీ ఆళ్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి జిల్లాలో ఏఐడీ కార్యాలయం యానాది సంఘాల కమ్యూనిటీ హాల్ నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటామని, వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో పార్టీలు చూడలేదు మతం చూడలేదు కులం చూడలేదు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఈ దేశంలో ఏకైక ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రంలో సంక్షేమ పాలన అందించడం ద్వారా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయనను తిరిగి అధికారంలోకి నిలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. పొన్నూరు నియోజకవర్గంలో యానాదుల సంక్షేమం ఒక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని పొన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ పేర్కొన్నారు. విద్య వైద్యం వ్యవసాయ రంగాలలో ప్రధానంగా విప్లవాత్మకమైనటువంటి మార్పులు తీసుకురావడం



ద్వారా పేదలకు అన్ని సౌకర్యాలు చేరువు చేయటంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి సఫలీకృతం అయ్యారన్నారు. కరోనా సమయంలో సైతం ఏ సంక్షేమ పథకం కూడా ఆగకుండా ప్రజలకు నేరుగా వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయడం ద్వారా వారికి తోడుగా నిలిచారన్నారు. నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూల్ లకు దీటుగా మార్చడం తో పాటు ఇంగ్లీష్ విద్యను పేదలకు అందించటం ద్వారా వారి అభ్యున్నతికి కృషి చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. కులమతాలు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేయడం ద్వారా వాలంటీర్ల ద్వారా నేరుగా ఇంటికి చేర్చి వారికి మరింత దగ్గరైన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పేదవాడికి కార్పొరేట్ వైద్యంఅందించడంతోపాటు. ఇంటికి డాక్టర్ పథకాన్ని అమలు చేయడం ద్వారా పేదల ఆరోగ్యాన్ని బాగు చేయటంలో ఆయన సఫలీకృతమయ్యార న్నారు. ఎటువంటి అవినీతికి తావు లేకుండా తమ పథకాల కోసం ఎవరి వద్ద చేయి చాపకుండా పేదలకు అన్ని సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని ,తిరిగి ఆ పథకాలన్నీ కొనసాగేందుకు మరోసారి వైయస్ జగన్మోహన్ రెడ్డి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ ఎస్టి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గూండా సురేంద్ర, వైసీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధికార ప్రతినిధి ఎందేటి వెంకటసుబ్బయ్య, ఎస్టి నాయకులు, వైఎస్సార్సీపీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీని నేరుగా బంగాళాఖాతంలో కలపడం ఖాయం

## పొన్నూరు మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్



పెదకాకాని మేజర్ న్యూస్: రాష్ట్రంలో విధ్వంసకర అరాచక పాలన సాగించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ప్రజలు నేరుగా బంగాళాఖాతంలో కలపడానికి సిద్ధంగా ఉన్నారని పొన్నూరు మాజీ శాసనసభ్యులు సంఘం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన పెదకాకానిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటికీ జగన్ ప్రభుత్వం అరాచకాలు కొనసాగుతూనే ఉన్నా యని సాక్షాత్తు మంత్రులే ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తున్నా రని, ప్రజలపై సిద్ధం సభల పేరుతో రాష్ట్ర ముఖ్యమంత్రి దాడులు చేస్తున్నారని ఇది ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. ఒక్క అవకాశం అంటూ 2019లో ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టిన జగన్మోహన్ రెడ్డి తన విశ్వరూపాన్ని ప్రజలపై చూపించా రని విసుగెత్తిన ప్రజలు ఆ పార్టీని ఆ ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని ఓడిపో తానన్న భయంతో జగన్మోహన్ రెడ్డి మరిన్ని విధ్వంసకర పరిస్థితు లకు దారితీస్తున్నారని అన్నారు. రా ష్ట్రంలో ఇంకా తాను అధికా రంలో ఉన్నట్టు కలలుగంటున్నాడని, అది కలగానే మిగులుతుం దని ఆయన అన్నారు. సంఘం డైరీ పై గత ఐదు సంవత్సరాల నుంచి సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తో పాటు ఆ పార్టీ నాయకులందరూ విషం చిమ్ముతూనే ఉన్నారని రైతుల సొత్తు అయిన సంఘం డైరీని ఎవరు ఏమి చేయలేరని ఆయన అన్నారు కంపెనీ చట్టం కింద ఒక అద్భుతమైన వ్యాపార సంస్థగా కొనసాగుతున్న సంఘం డైరీపై దుష్ప్రచారాలు మానుకో వాలని ఆయన అన్నారు. సంఘం డైరీ నుండి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ను సస్పెండ్ చేయాలని ఇటీవల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీ కృష్ణ ఎన్నికల కమిషన్ కు ఫిర్యా దు చేయడం వాయువేగంగా అధికారులు చర్యలు తీసుకోవడానికి ఉపక్రమించడం చూస్తుంటే అధికారులందరూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా మారా రని అరాచక ప్రభుత్వానికి సపోర్ట్ చేస్తున్న అధికారులు సైతం తమ ఉద్యోగాలు పోగొట్టుకుం టారని హెచ్చరించారు. అధికార పార్టీ ఎన్నికల ఉల్లంఘన పైతెలుగుదేశం పార్టీ చేస్తున్న ఫిర్యాదులను సైతం అధికారులు పట్టించుకోవడంలేదని అలాంటివారు తగిన మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. డివిసి హాస్పటల్లో వైద్యం పేరిట ఓటర్లను ఆకర్షిస్తున్నారని అంబటి మురళీకృష్ణ ఆరోపిం చారని ఇది సరికాదని ఆయన అన్నారు. వ్యాపార సంస్థలపై ఫిర్యాదులు మొదలుపెడితే తాను కూడా ఆళ్ల అయోధ్య రామిరెడ్డి పై రామ్ కి ఇన్ఫ్రా పైన ఫిర్యాదు చేయటానికి సిద్ధంగా ఉన్నానని అంబటి మురళీకృష్ణ కు చెందిన బజరంగ్ దళ్పై కూడా ఫిర్యాదు చేయ టానికి సిద్ధంగా ఉన్నానని నరేంద్ర కుమార్ పేర్కొన్నారు వాలంటీర్ వ్యవస్థను పూర్తిగా తమ స్వార్థం కోసం వాడుకుంటూ ప్రజలకు భయభ్రాంతులను గురిచేస్తున్నారు. ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజిని ఇరిగేషన్ శాఖ మంత్రి అంబటి రాంబాబు సాంఘి క సంక్షేమ శాఖ మంత్రి మెరుగ నాగార్జునలు తమ శాఖల పరిధి లోని ఉద్యోగులపై తమకు ఓట్లు వేయాలని ఓట్లు వేయించాలని ఒత్తిడి తీసుకొస్తున్నారని, ఇలాంటి కార్యక్రమాలు ఎన్నికల కమిషన్కు కనబడటం లేదని, ఎన్నికలు నీస్పాక్షపాతంగా జరగాలం టే రాష్ట్ర ముఖ్యమంత్రిని క్యాబినెట్ మంత్రులను తొలగించాలని నరేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. ఐదేళ్లపాటు పొన్నూరు నియో జకవర్గాన్ని నిలువు దోపిడీ చేసి వేలకోట్ల సంపాదించిన స్థానిక శాసన సభ్యుడు కిలారి వెంకట రోసయ్యకు ప్రమోషన్ ఇచ్చి మరి గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా నిలబెట్టారంటే ఆ పార్టీ నైతికత ను ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు. పెదకాకాని మండలంలో రాజధా నిలో పట్టాలు పొందిన పట్టాదారుల నుండి 15 వేల నుండి 25 వేల వరకు వైసీపీ నాయకులు దండుకున్నారని డబ్బులు ఇవ్వని వారికి పట్టాలు కూడా ఇవ్వలేదని ఇప్పటికీ ఇళ్ల పట్టాలు నాయ కుల చేతుల్లోనే ఉన్నాయని ఆయన ఆరోపించారు. అన్ని వర్గాల వా రిని వంచించిన ఈ ప్రభుత్వాన్ని చరమగీతం పాడటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పెదకాకాని మండల నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీతోనే వికలాంగులకు న్యాయం

## పొన్నూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ



పొన్నూరు మేజర్ న్యూస్ : వికలాంగుల సమస్యల పరి ష్కారానికి వైయస్ఆర్ పార్టీ కట్టుబడి పని చేస్తున్నదని నియోజకవర్గ వైస్సాపరధి అభ్యర్థి అంబటి మురళీకృష్ణ పేర్కొన్నారు. పొన్నూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పొన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వికలాంగులు విభాగం రాష్ట్ర అధ్యక్షులు బందల కిరణ్ రాజ్. గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వికలాంగులకు వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా వికలాంగుల విభాగ అధ్యక్షుడు నూరు భాషా అల్లా బక్షు, పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఎన్నికల సమరానికి సై అంటున్న రావి వర్గం



**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు పట్టణ, మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు, బూత్ కమిటీ కన్వీనర్ల సమావేశానికి సమాయత్తం అవుతున్న రావి అభిమానులు.అందులో భాగంగా గురువారం పొన్నూరు పట్టణంలోని కిరాణా మర్చంట్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్ ను పరిశీలి స్తున్న రావి అనుచరులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొన్నూరు నియోజకవర్గంలో వైయస్సార్ పార్టీ పునాదులను నిర్మించిన రావి వెంకటరమణ అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునేది లేదని వారు పేర్కొన్నారు. రావి వెంకటరమణ కార్యకర్తలు నాయకులతో సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం ఓ మంచి నిర్ణయానికి రావడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. త్వరలోనే సమావేశం తేదీని ఖరారు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గెరా సుబ్బయ్య , తజ్ముల్ బేగ్, షేక్ సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.



## ఇండిపెండెంట్ అభ్యర్థిగా రావి వెంకటరమణ?

**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు పట్టణ, మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు, బూత్ కమిటీ కన్వీనర్ల సమావేశానికి సమాయత్తం అవుతున్న రావి అభిమానులు.అందులో భాగంగా గురువారం పొన్నూరు పట్టణంలోని కిరాణా మర్చంట్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్ ను పరిశీలిస్తున్న రావి అనుచరులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రావి వెంకటరమణ కార్యకర్తలు నాయకులతో సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం ఓ మంచి నిర్ణయానికి రావడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. త్వరలోనే సమావేశం తేదీని ఖరారు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గెరా సుబ్బయ్య , తజ్ముల్ బేగ్, షేక్ సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ధూళిపాళ్లను సంగం డైరీ చైర్మన్ పదవి నుండి తొలగించాలి




**పొన్నూరు మేజర్ న్యూస్ :** ఎన్నికల సక్రమ నిర్వహణకు తెదేపా అభ్యర్థి ధూళిపాళ్ల ను సంగం డైరీ చైర్మన్ పదవి నుండి తొలగించాలని ఎన్నికల కమిషన్ కు పొన్నూరు నియోజకవర్గ వైకాపా అభ్యర్థి అంబటి మురళీకృష్ణ ఫిర్యాదు చేశారు. సంగం డైరీ చైర్మన్ పదవిలో ఉన్నందున పాల ఉత్పత్తిదారులు ,సంఘం డైరీలో పనిచేయు ఉద్యోగులు ఓటర్లను ప్రలోభ పెట్టే అవకాశం ఉన్నందున తెదేపా అభ్యర్థి అయిన ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ను ఆ పదవి నుండి తొలగించాలని ఆయన ఫిర్యాదులు కోరారు. దీనిపై ఎన్నికల కమిషన్ ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి..

## టీడీపీ అభ్యర్థి దూళిపాళ్ల స్టిక్కర్ల సైకిల్ గుర్తింపు

### సీజ్ చేసిన అధికారులు



**పొన్నూరు మేజర్ న్యూస్ :** మండలం చింతలపూడి గ్రామంలోని ఓ రైస్ మిల్లులో గురువారం ఎన్నికల అధికారులు తెలుగుదేశం అభ్యర్థి దూళిపాళ్ల నరేంద్ర కుమార్ స్టిక్కర్లు అంటించి ఉన్న 563 సైకిలను గుర్తించారు. పొన్నూరు ఎంపీడీవో రత్నజ్యోతి సిబ్బందితో వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. తెదేపా నాయకులు సైకిళ్లను పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉంచినట్లు సమాచారంపై దాడి చేసిన అధికారులు పూర్తిస్థాయిలో విచారిస్తున్నారు. కావూరి వెంకటేశ్వర్లు అను వ్యక్తి పేరిట ఉన్న రైస్ మిల్లులో సైకిల్లను గుర్తించి నా అధికారులు వాటిని సీల్ చేసి విచారణ చేపట్టారు . ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలి

### పొన్నూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిని లక్ష్మీ కుమారి



**పొన్నూరు మేజర్ న్యూస్ :** మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిపేందుకు అన్ని రాజకీయ పార్టీలు ప్రజలు సహకరించాలని పొన్నూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిని లక్ష్మీకుమారి కోరారు. అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకోవడం ద్వారా ఎన్నికలను ఎన్నికల ప్రక్రియను సక్రమంగా నిర్వహించేందుకు ముందుకు సాగుతున్నామన్నారు అందరూ ఎన్నికల సంఘం ఈనెల 16న ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించడం జరిగిందని ఏప్రిల్ 18న ఆంధ్ర రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియకు నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందని మే 13న ఎన్నికలు జరుగుతాయని జూన్ 4న ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరుగుతుందని ఆమె తెలిపారు . మోడల్ కోడ్ ఆఫ్ కండక్టును నిర్వహిస్తూ ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ ఎస్ టి టీం ,బిబిటి టీములను, ఏర్పాటు చేయడం ద్వారా ఇప్పటికే పొన్నూరు పట్టణం మండలం, చేబ్రోలు కాకాని మండలాలలో ఎన్నికల ప్రక్రియను ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున ప్రత్యేక టీమ్ ల ద్వారా నియోజకవర్గంలో నిఘా ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఎన్నికల ప్రచారానికి , ర్యాలీలకు ,సభల నిర్వహణకు, ప్రచార వాహనాలకు అనుమతులను ఆన్లైన్లో గాని నేరుగా వచ్చి గాని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల కార్యాలయంలో తీసుకోవచ్చునని ఆమె తెలిపారు. నిబంధనలకు లోబడి అనుమతులను త్వరితగతిన పూర్తి చేసేందుకు పోలీసు ,విద్యుత్తు ,ఫైర్ తదితర శాఖలను అనుసంధానం చేయడం జరిగిందన్నారు. ఎన్నికల ఖర్చుపై నిఘా పెట్టడం ద్వారా ఎప్పటికప్పుడు అభ్యర్థులు చేస్తున్న ఖర్చులను ఉన్నత అధికారులకు అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సక్రమంగా నిర్వహించేందుకు సమాచారాన్ని ప్రజల వద్దకు తీసుకొని పోయి మీడియా తమ పాత్రను సైతం తోడ్పాటును అందించాలని ఆమె కోరారు.

# ప్రజలకు అండ..వైసీపీ జెండా.!

### సామాజిక సాధికారత వైసీపీ తోనే సాధ్యం : రాష్ట్ర విద్యార్థి విభాగం అధికార ప్రతినిధి భాను



**పెదకాకాని మేజర్ న్యూస్:** అన్ని వర్గాలకూ అధికారం కట్టబెట్టి దేశంలోనే సామాజిక సాధికారతను మాటల్లో కాక చేతుల్లో చేసి చూపిన మొట్టమొదటి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని రాష్ట్ర విద్యార్థి విభాగం అధికార ప్రతినిధి బండ్లమూడి భాను కిరణ్ అన్నారు. గురువారం పెదకాకానిలో మాట్లాడుతూ తన సుపరిపాలనతో వెనుకబడిన వర్గాలను గుండెల్లో పెట్టుకున్న జగనన్న ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ వారందరికీ ఆత్మబంధువుగా మారారని తెలిపారు. అటువంటి మహెూన్నత వ్యక్తిత్వం, సుపరిపాలనాదక్షత, ప్రజల కోసమే పనిచేసే తత్వం గల నేత తమ నాయకుడని చెప్పుకునేందుకు తామెంతో గర్వపడుతున్నామన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ పాలన చూసి ప్రజలంతా మళ్ళీ ఆయన్నే ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు.అందుకు అన్ని వర్గాల ప్రజల నుంచి లభిస్తున్న అనూహ్య ఆదరణే అందుకు నిదర్శనం అన్నారు. జోరుగా అమలవుతున్న అటు అభివృద్ధి,ఇటు సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి పార్టీ తిరుగులేని శక్తిగా ఎదిగిందన్నారు. విపక్షాలకు తావు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసిన ఏకైక సి ఎం వై యస్ జగన్ మాత్రమే అని కొనియాడారు. టిడిపి హయాంలో విద్య మిధ్యగా మారిందని,నేటి తరం విద్యార్థులకు ముఖ్యమంత్రిగా వై యస్ జగన్ వుండటం ఓ వరమన్నారు.

## అధికారంలోకి రాగానే అన్ని సమస్యలు పరిష్కరిస్తా



**పెదకాకాని మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానికంగా ఉన్న అన్ని సమస్యలు పరిష్కరిస్తానని పొన్నూరు మాజీ శాసనసభ్యులు తోలిపాల నరేంద్ర కుమార్ ప్రజలకు హామీ ఇచ్చారు. గురువారం పెదకాకాని మండలం పెదకాకాని గ్రామంలోని ముస్లిం పాలెం ఏరియా వద్ద గల ముస్లిమ్స్ ప్రజానికంతో బావి దగ్గర జెండా చెట్టు దగ్గర ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను నరేంద్ర కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. ముస్లిమ్స్ పాలెంలో వున్న మసీద్ పాతది అయి శిథిల వ్యవస్థకు చేరింది. ఆ మసీద్ ను మరల పునర్మాణంలో భాగస్వాములు కావాలని ముస్లిం పాలెంలో వున్న ముత్తవల్లిలు, ముజావార్లులకు గతంలో హాజరత్ బాజీ బాబా దర్గాలో వున్న హక్కులు గత కొంత కాలంలో అవి పోయిన్నాయి. మరల దర్గాలో హక్కులు కల్పించాలని ముస్లిం పాలెం కు చెందిన ఈద్గా స్థలం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేయాలి అని ఆ స్థలంలో ముస్లిం సోదరులు వివాహం కొరకు ఒక్క షాదీఖానా కట్టించాలి అని త్రాగునీటి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అధికారంలోకి రాగానే ఈ సమస్యను పరిష్కరించాలని ముస్లిం మైనార్టీలకు దుల్హన్ పథకం ఇమామ్లు, మోజాంలకు జీతభత్యాలు మసీదుల రిపేర్లకు అమౌంట్, రంజాన్ తోఫా, అబ్దుల్ కలాం విదేశీ విద్య, మైనార్టీ కార్పొరేషన్ లోన్లు ఇవ్వాలని కాలనీలో గత ప్రభుత్వం లో ఇచ్చిన పింఛన్లు ఈ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత కొంతమందికీ కొన్ని కారణాలు వల్లన తీసివేసింది తీసివేసిన పింఛన్లు మరల ఇప్పించవలిసిందిగా కాలనీలో వున్న నిరుపేదలకు అర్హత కల్గిన వారికి ఇల్లు స్థలాలు ఇప్పించాలి అని సొంత స్థలాలు ఉండి ఇల్లు కట్టుకోవడానికి సబ్సిడీ రుణాలు మంజూరు చేయించాలని కాలనీలో సైడ్ డ్రైన్స్ నిర్మాణం చేపట్టి మురుగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అధికారంలోకి రాగానే సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని ఆ ఏరియా ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలం, గ్రామంలోని తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆటో రిక్షా కాలనీ వర్కర్స్‌కి అండగా ఉంటా

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం 4 వ డివిజన్ రెడ్లబజార్ ప్రాంతంలో ఆటో రిక్షా కాలని ఓనర్స్,వర్కర్స్ ని కలిసి వారి సమస్యలును తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి హామీ ఇస్తానని తెలియజేస్తూ వారిని కూటమి పార్టీ కి మద్దతు తెలియచేయాలనీ గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్ కోరారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గం లో చేతి వృత్తులు చేసుకునే వారు ఎక్కువగా ఉన్నారని ముఖ్యంగా మెకానిక్లు రిపేర్ వర్క్ లు చేసావారు ఉన్నారని వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం అందటం లేదని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి అండగా ఉంటామని ప్రభుత్వం తరపున అందవలసిన సహాయాలను, సంక్షేమ పథకాలను అందే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ నాయకులు రబ్బానీ, నాగిరెడ్డి, అన్వర్, భాస్కర్, మాల్యాద్రి, సలీమ్, హలీం, శ్రీను నాయక్, అతఉల్లా తదితరులు పాల్గొన్నారు..

# రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం



చల్లపల్లి మేజర్ న్యూస్ : చల్లపల్లి మండలం మెకావారిపాలెం సొసైటీ లో సభ్యత్వం కలిగిన రైతు పాగోలు రామరావు( 77) బుధవారం మృతి చెందాగా కుటుంబ సభ్యులకు సొసైటీ తరుపున గురువారం రూ. 15 వేలు సీఈఓ కోరుకొండ శ్రీనివాసరావు, సూపరవైజర్ పెనుముడి శ్రీనివాసరావు లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు మేకా శ్రీధర్, రవ్వరాపు వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

# మండల ప్రజలు ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలి



దుగ్గిరాల ,మేజర్ న్యూస్ ..మంగళగిరి నియోజకవర్గంలోని దుగ్గిరాల మండల గ్రామంలో గురువారం వైసిపి పార్టీల అభ్యర్థులు ప్రచారానికి శ్రీకారం చుట్టారు .తొలిగా మండల పరిధిలోని పేద కొండూరు గ్రామంలో గల కనకపుట్టలమ్మ తల్లిదీవెనలు తీసుకుని మొట్టమొదటిగా ప్రచారం ప్రారంభించారు. ప్రచార కార్యక్రమంలో వైసిపి పార్టీ మంగళగిరినియోజకవర్గ అభ్యర్థి. మురుగుడు లావణ్య గుంటూరు పార్లమెంట్ వైసిపి పార్టీ అభ్యర్థి కిలారి రోశయ్య తో పాటు శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణారెడ్డి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల మండల ప్రజా. ప్రతినిధులు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లావణ్య కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ,జ్యోతిరావు పూలే కన్న కల. లను. ఆశయాలను నెరవేర్చుతున్న రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి. పాలనలో పేదరికం లేదని, పేద ప్రజలు తలెత్తుకుని తిరిగే విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని లావణ్య అన్నారు. ఈ వ్యవస్థను తిరిగి ఇదేవిధంగాకొనసాగించేందుకు ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేయాలన్నారు. మీ కుటుంబ సభ్యులుగా లావణ్యను గుంటూరు పార్లమెంటు వైసిపి అభ్యర్థిగా కిలారు రోశయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. గుంటూరు పార్లమెంటు వైసిపి పార్టీ అభ్యర్థి కిలారి రోశయ్య మాట్లాడుతూ అమ్మవారి దీవెనలతో ప్రచారాన్ని ప్రారంభిం చడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. కాలనీలలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయని. అనటానికి ప్రజల నుండి వచ్చే స్పందనే. దీనికి నిదర్శనమని రోశయ్య అన్నారు. ఈ రాష్ట్రంలో జగనన్న వలనే పేదరిక నిర్మూలన సాధ్యమైనద న్నారు. గత ప్రభుత్వ హయాంలో 14 సంవత్సరాలు ముఖ్య మంత్రిగా చేసిన వ్యక్తి పేదరిక నిర్మూలనకు ఏమి ప్రయత్నాలు చేయలేదన్నారు. పేదరిక నిర్మూలన ,సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినందువలన నే దేశంలో అభివృద్ధి లో మొదటిగా ఉందన్నారు .ప్రతిపక్షాలు కావాలనే దుష్ప్రచారాలు చేయడం మినహా అభివృద్ధిపై కన్నెత్తి చూడడం లేదని రోశయ్యావిమర్శించారు. పేదరికాన్ని నిర్మూలించడంలో అది ఒక్క రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. రాను న్న ఎన్నికల్లో ప్రజలందరూ ఆశీర్వదించుచున్నారని తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉండటం తధ్యమని రోశయ్య అన్నారు. గ్రామంలోని ప్రజలందరూ మంగళగిరి నియోజకవర్గ వైసిపి పార్టీ నుండి పోటీ చేస్తున్న మురుగుడు లావణ్యను గుంటూరు పార్లమెంటు నుండి వైసీపీ పార్టీపై పోటీ చేస్తున్న కిలారు రోశయ్యను అత్యధికంగా ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు .ఈ కార్యక్రమంలో యార్డు చైర్మన్, మండల ప్రజా ప్రతినిధులు ,సర్పంచులు అభిమానులు పార్టీ ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేల ఏళ్ల చరిత్రకు పుట్టినిల్లు దివిసీమ - మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్



చల్లపల్లి,మేజర్ న్యూస్ : వేల ఏళ్ల చరిత్రకు పుట్టినిల్లు దివిసీమ అనీ, పురిటిగడ్డలో లభించిన ఇక్ష్వాకుల నాటి బ్రాహ్మి లిపి శాసనం నిరూపితం చేసిందని మాజీ ఉపసభాపతి డా. మండలి బుద్ధప్రసాద్ అన్నారు. చల్లపల్లి మండలం పురిటిగడ్డ గ్రామంలోని పోతురాజు దేవాలయ పునఃనిర్మాణ క్రమంలో పోతురాజు శిల పురాతన చరిత్ర వెలుగులోకి వచ్చింది. ఆలయ పునఃనిర్మాణ కమిటీ పెద్దలు నాదెళ్ల శివరామకృష్ణ, పురిటిగడ్డ జడ్పీ హైస్కూల్ ప్లస్ అధ్యాపకురాలు ఓలేటి ఉమా సరస్వతి ఈ పోతురాజు శిల ప్రాచీనత గుర్తించి పురావస్తు శాఖ దృష్టికి తీసుకువెళ్లారు. తద్వారా ఈ ప్రాచీన శిల చరిత్ర వెలుగుచూడగా, గురువారం బుద్ధప్రసాద్ పురిటిగడ్డకు వచ్చి పోతురాజు శిలను పరిశీలించి స్థానిక పెద్దలతో మాట్లాడారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, ప్రాచీన శిల మూడవ శతాబ్దం నాటిది అనీ, ఇక్ష్వాకుల కాలం నాటి ఈ శిలపై ప్రాకృత భాషలో ఆనందా అనే బౌద్ధగురువు శ్లాబు వేయించాడని రాసి ఉందని ఆర్కిలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా శాసన విభాగం సంచాలకులు తెలియచేశారన్నారు. శాతవాహనుల తర్వాత ఇక్ష్వాకులు క్రీ.శ. 200-218 మధ్య దాదాపు వందేళ్లపాటు నాగార్జుకొండ సమీపంలోని విజయపురిని రాజధానిగా చేసుకుని పరిపాలించారనీ, ఆ సమయంలో దివి ప్రాంతం వారి పాలనలో ఉండేదన్నారు. కృష్ణానది లోయలో బౌద్ధమతాన్ని వ్యాపింపచేయటమే కాకుండా బౌద్ధ శిల్ప కళను ప్రోత్సహించారని చెప్పారు. నాగార్జున కొండను గొప్ప బౌద్ధ విద్యాకేంద్రంగా రూపొందించారని బుద్ధప్రసాద్ చరిత్రను వివరించారు. దేశవిదేశాల నుంచీ విద్యను అభ్యసించటానికి ఇక్కడకు వచ్చేవారనీ, అప్పటికే ఘంటసాల గొప్ప బౌద్ధ క్షేత్రంగా వర్ధిల్లుతోందని తెలిపారు. ప్రాచీన శిలలు, శిల్పాలు, శాసనాలు ఎక్కడ లభ్యమైనా ప్రజలు తెలియచేయాలని బుద్ధప్రసాద్ ప్రజలను కోరారు. పురిటిగడ్డ పేరు ప్రాధన్యత కలదనీ, గడ్డ అంటే నది ఒడ్డున కల భూభాగము అని అర్ధమనీ,2 పురిటిగడ్డ అంటే నది ఒడ్డున గల తొలిగడ్డగా భావించవచ్చని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో పురిటిగడ్డ ఖాదీ ఉత్పత్తి కేంద్రంగా వర్ధిల్లిందన్నారు. 1929లో మహాత్మా గాంధీ పురిటిగడ్డ ప్రాంతానికి వచ్చినప్పుడు అనుదినం 60రాట్నా లు వడకటం చూసి ఆనందం వ్యక్తం చేశారని తెలిపారు. అడుగ డుగునా చరిత్ర ఉన్న దివిసీమలో జన్మించటం అదృష్టమనీ, దివిసీమ స్వర్గసీమ అని అభివర్ణించారు. మూడు పర్యాయాలు దివిసీమ నుంచీ ప్రాతినిధ్యం వహించటం ఎంతో అదృష్టంగా భావిస్తానని తెలి పారు. మహెూన్నత వారసత్వాన్ని నిలబెట్టుకోవాలనీ, ఆ వారసత్వానికి తగిన విధంగా వ్యవహరిస్తూ భవిష్యత్తు చరిత్రలో మనమూ నిలవాలనే భావన ప్రతి ఒక్కరిలోనూ కలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఎంపీటీసీ రాజులపాటి అంకమ్మ, ప్రముకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, పరుచూరి సురేష్, దేవభక్తుని గోపాలకృష్ణ, పరుచూరి బసవ శంకరరావు, కైతేపల్లి శ్రీనివాసరావు, తాతా సుబ్బారావు, దొడ్డపనేని రంగారావు, చిమటా వెంకటేశ్వరరావు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే అవాకులు చెవాకులు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : మన్నవ.మోహనకృష్ణ గురువారం గుంటూరులోని పార్టీ కార్యాలయం నుంచి ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. “చంద్రబాబు ప్రజాగళం సభకు వస్తున్న జనం స్పందన చూసి వైసీపీ నేతలు వణికిపోతున్నారు. పైకి మాత్రం చంద్రబాబు సభలకు జనం రావటం లేదని బుకాయిస్తున్నారు. సిద్ధం సభలకు మందు, బిర్యానీ డబ్బులిచ్చినా వైసీపీ కార్యకర్తలు కూడా రావటం లేదు. చంద్రబాబు సభలకు ప్రజలు స్వచ్ఛందంగా హాజరవుతున్నారు. ఐదేళ్లపాటు దోచిన సొమ్మంతా తాడేపల్లి ప్యాలెస్ నుంచి కంటెయినర్లలో తరలించి వైసీపీ అభ్యర్థులకు చేరవేస్తున్నారు. కానీ పైకి మాత్రం అది జగన్ సిద్ధం సభలకు పాంట్రీ కంటెయినర్ అని ఒకసారి... మరోసారేమో సిద్ధం సభలకు తీసుకున్న ఆర్టీసీ బస్సులకు చెల్లించాల్సిన అద్దె డబ్బులు అందులో తీసుకెళ్లారంటూ అబద్దాలు చెబుతున్నారు. సజ్జల చెబుతున్నట్లు పాంట్రీతో కూడిన కిచెన్ కంటెయినర్ అయితే అంత రహస్యంగా సీఎం క్యాంపు ఆఫీసులోకి వెళ్లాల్సిన అవసరం ఏంటి? %ూ్రా 16% 0363 నెంబర్‌తో ఉన్న కంటెయినర్ తాడేపల్లి సీఎం క్యాంపు ఆఫీసుకుకి వెళ్లింది.? సాధారణంగా సీఎం క్యాంపు కార్యాలయానికి వెళ్లే వాహనాలను ప్రధాన దారిలో ఉన్న మెయిన్ గేట్ వద్ద తనిఖీ చేసి వాహనం, అందులో ఉన్న వారి వివరాలు నమోదు చేస్తారు. లోపలికి వెళ్లాక అక్కడ మరో చెక్ పోస్ట్ వద్ద సిబ్బంది ఈ వివరాలు సరిచూసుకుని వాహనాన్ని స్కానర్ మీదుగా లోపలికి పంపుతారు. కానీ మెయిన్ గేట్ వద్ద ఈ కంటెయినర్‌కి సంబంధించిన ఎలాంటి వివరాలు నమోదు చేయలేదు. రెండో చెక్ పోస్టు ముందు వైపు స్కానర్ మీదుగా వెళ్లకుండా చెక్ పోస్ట్ వెనుక వైపు నుంచి ఈ కంటెయినర్‌ని క్యాంపు కార్యాలయంలోకి తీసుకెళ్లారు. అక్కడ ద్వారం వద్ద వాహనాన్ని వెనక్కి తిప్పి కంటెయినర్ బాగాన్ని సుమారు గంటసేపు లోపలివైపు తిప్పి ఉంచారు. సీఎం ఇంటిలోకి అన్ని నిబంధనలు అతిక్రమించి వెళ్లి వచ్చిన ఈ కంటైనర్ తనిఖీ ఎందుకు చేయలేదు? పాంట్రీ కంటెయినర్ అయితే అంత రహస్యంగా లోపలికి తీసుకెళ్లాల్సిన అవసరం ఏంటి? ఈ కంటెయినర్ మధ్యాహ్నం 1 గంకి విజయవాడ బస్టాండ్ ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ముందు ఆగింది. దానిలో నుంచి కరెన్సీ కట్టలతో నిండిన అట్టపెట్టలను దింపి డిపో క్లర్క్ అధికారి చాంబర్‌లోకి తీసుకెళ్లారు. ఆర్టీసీని వాడుకుని కోట్లాది రూపాయలు అక్కడ నుంచి సులువుగా రాష్ట్రం మొత్తం తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ వాహనంలో నుంచి కరెన్సీ కట్టలు వచ్చాయో లేదో ఆర్టీసీ సమాధానం చెప్పాలి. తక్షణమే ఈసీ అధికారుల విజయవాడ బస్టాండ్, ఎన్టీఆర్ బ్లాక్ సీసీటీవీ పుటేజీలు పరిశీలించాలి. దీనిపైన ఈసీ,సీబీఐ విచారణ జరపించాలి. అప్పుడే వాస్తవాలు బయటకొస్తాయి. చంద్రబాబు గెలిస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని జగన్, సజ్జల, వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అన్న క్యాంటీన్ లు మూసివేసి పేదల కడుపు కొట్టింది ఎవరు? 26 దళిత సంక్షేమ పథకాలు రద్దు చేసి దళితులను వంచనకు గుర చేసింది ఎవరు? విదీశీ విద్య, పెళ్లికానుక రంజాన్ తోఫా, క్రిస్మస్, సంక్రాంతి కానుక వంటి వందకు పైగా అన్న క్యాంటీన్ లు మూసివేసి పేదల కడుపు కొట్టింది ఎవరు? 26 దళిత సంక్షేమ పథకాలు రద్దు చేసి దళితులను వంచనకు గురి చేసింది ఎవరు? విదీశీ విద్య, పెళ్లికానుక రంజాన్ తోఫా, క్రిస్మస్, సంక్రాంతి కానుక వంటి వందకు పైగా 130కి పైగా సంక్షేమ పథకాలు రద్దు చేసింది జగన్ కాదా? ప్రజలందరికి తెలియజేస్తున్నాం... చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే ఇంతకంటే రెట్టింపు సంక్షేమ పథకాలు అమలు చేస్తాం. వైసీపీ మాయ మాటలు నమ్మొద్దు. వైసీపీ పని అయిపోయింది, వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించి బంగాళా ఖాతంలో కలిపేందుకు సిద్ధంగా ఉన్నారు.” అని మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు.

# ప్రజలు జగన్ రెడ్డి అరాచకపాలనని తరీమేయాలి - మొహమ్మద్ నసీర్



గుంటూరు, మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం 3వ డివిజన్ బాలజి నగర్, లక్ష్మినగర్ ప్రాంతాల్లో ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి ప్రభుత్వం వచ్చాక ఇచ్చే సంక్షేమ పథకాలను అభివృద్ధిని గురించి ప్రజలకు గుంటూరు తూర్పు నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి మొహమ్మద్ నసీర్ వివరించారు. ఈ సందర్బంగా నసీర్ మాట్లాడుతూ మోస పూరిత మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి చేసిన మోసాన్ని ప్రజలందరు గ్రహించారని రాష్ట్రాన్ని అప్పులమయం చేసి ప్రజల జీవనాధారా లను దెబ్బతీశాడని గుంటూరు తూర్పు నియోజక వర్గంలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఈ ప్రభుత్వంలో ఎదుర్కొన్న సమస్యలను తెలియజేస్తున్నారని ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ప్రజలు ఎదురుచూస్తున్నామని తెలుపుతున్నారని వైసీపీ ప్రభుత్వాన్ని తరిమేసి రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి పార్టీ తమ ఓట్లను వేసి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కాబోతున్నారని తెలియచేసారు ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు బట్టా రాజా, అల్లం బాజీ, యల్లవుల అశోక్, కరేటి తిరుమల రాజు,శ్రీను నాయక్ చీమట ప్రభాకర్, కాయల సాంబశివరావు, కొలగాని సుబ్బారావు, కొండలు, తదితరులు పాల్గొన్నారు

నేటి దినపత్రిక సూర్య గుంటూరు జిల్లా ఎడిషన్ ఇంచార్జి వెంకట రమణా రావు కుమారుడు తారక ప్రభు తేజ్, స్వాతిల వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన సూర్య కుటుంబ సభ్యులు



# పొన్నూరు వైసీపీకి అసమతి పోరు



**పొన్నూరు మేజర్ న్యూస్ :** నియోజకవర్గం లో వైసీపీలో గ్రూపుల పోరు నడుస్తోంది. రెబల్ అభ్యర్థిగా తెరపైకి మాజీ ఎమ్మెల్యే రావి వెంకట రమణ పేరు. ఈయన మొద ట పొన్నూరు అసెంబ్లీ ఎమ్మెల్యే సీటును ఆశించారు. అది దక్కక పోవడంతో వెంక టరమణ గత కొద్ది రోజులుగా జగన్ వైఖరి పై తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. ఇకపోతే ప్రస్తుత పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్యకు, రావి వెంకటరమణ కు మధ్య వైరం ఉంది. ఇతను ప్రస్తుతం గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా బరిలోకి ఉన్నారు. ఇది ఇలా ఉంటే పొన్నూరు వైసీపీ అభ్యర్థిగా మంత్రి అం బటి రాంబాబు సోదరుడు అంబటి మురళి దిగబోతున్నాడు. అంబటి మురళి అభ్యర్థిత్వాన్ని రావి వెంకట రమణ వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. 2014 ఎన్నికల్లో పొన్నూరు వైసీపీ అభ్యర్థిగా బరిలోకి దిగి వెంకటరమణ ఓటమిపా లయ్యారు. వెంకటరమణ ఐదు సార్లు ప్రత్తిపాడు ఎమ్మెల్యేగా గెలిచిన మాకి నేని పెద్దరత్తయ్యను 2004 ఎన్నికల్లో ఓడించి రాజకీయంగా మంచి గుర్తిం పును తెచ్చుకున్నారు. ఆ తర్వాత 2014 ఎన్నికల్లో ప్రత్తిపాడు ఎస్సీ నియోజ కవర్గంగా రిజర్వు కావడంతో 2014 ఎన్నికల్లో పొన్నూరు అసెంబ్లీ నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి వెంకట రమణ ఓడిపోయారు. దానితో 2019 లో రావి వెంకటరమణను పక్కనపెట్టి కిలారి రోశయ్యకు జగన్ టికెట్ ఇచ్చారు. పార్టీ అధికారంలోకి వస్తే నీకు మంచి స్థానాన్ని ఇస్తానని జగన్ చెప్పడంతో కిలారి రోశయ్య గెలుపు కోసం రావి వర్గం పని చేసి గెలిపించింది. ఇచ్చిన హామీ నిలబెట్టుకోకపోగా రోశయ్య వర్గం ఫిర్యాదుతో రావి వెంకటరమణను పార్టీ నుండి వైసీపీ సస్పెండ్ చేసింది. తిరిగి 2024 ఎన్నికల్లో రావి వెంకటరమణ టికెట్ ఆశించారు. కాకపోతే కాపు సామాజిక వర్గానికి చెందిన అంబటి మురళికి టికెట్ కేటాయించటంతో గత కొద్ది రోజులుగా రావి వెంకటరమణ తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. దానితో వెంకటరమణ వైసీపీ రెబల్ అభ్యర్థిగా పొన్నూరు నుంచి బరిలోకి దిగాలన్న ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈయన సన్నిహితులు , కొంతమంది పార్టీ సభ్యులు ఇతన్ని పొన్నూరు నుంచి పోటీ చేయాలని రావిపై ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తోంది. రెండు మూడు రోజుల్లో పొన్నూరు నియోజకవర్గంలో కార్యకర్తలు నేతల తోటి కీలక సమావేశాన్ని నిర్వహించాలని రావి నిర్ణయం. వైసీపీ నుండి రెబల్గా పోటీ చేయనున్నట్లు వార్తలు రావడంతో తెలుగుదేశం లేదా కాంగ్రెస్ పార్టీలో చేరాలంటూ ఆయా పార్టీల నుండి రావి వెంకటరమణకు ఆహ్వానం కూడా అందుకున్నట్లు తెలుస్తుంది. కాకపోతే రావి కార్యకర్తలు, అనుచరుల అభిప్రాయాల మేరకు త్వరలోనిర్ణయంప్రకటించనున్నారు. రావి వెంకటరమణఇండిపెండెంట్ గా బరిలోకి దిగితే పొన్నూరు, ప్రత్తిపాడు, అసెంబ్లీలతోపాటు గుంటూరు పార్లమెంటు పరిధిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓట్లకు గండి పడే అవకాశం లేకపోలేదు.

# అభివృద్ధి చూసి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి



**నందిగామ, మార్చి 28,మేజర్ న్యూస్:** పట్టణంలోని మెయిన్ బజార్ 5 వ వార్డులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి.. ప్రతి గడపకు తిరు గుతూ, ఎన్నికల ప్రచారం ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పాలనలో ఎమ్మెల్యే గా నా ఐదేళ్ల పదవీకాలంలో నియోజకవ ర్గాన్ని అన్ని రకాలుగా అభి వృద్ధి చేశా, ముఖ్యంగా గత నందిగా మను - ప్రస్తుత నందిగామను పోల్చు కుంటే ఎంత అభివృద్ధి జరిగిందో స్ప ష్టంగా కనబడుతుంది.నందిగామకు రెవిన్యూ డివిజన్ సాధించాం.. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు, వంద పడకల ఆసుపత్రి మం జూరు, రూ. 1.30 కోట్లతో శివాలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన, కేం ద్రీయ విద్యాల యం మంజూరు, నగర పంచాయతీ నుండి మున్సిపాలిటీగా అప్ గ్రేడేషన్, అనాసాగరం- డివిఆర్ కాలనీలలో వైయస్సార్ హె ల్త్ క్లినిక్లను ఏర్పాటు చేసాము.బాబు జగ్జీవన్ రామ్ భవనాన్ని అత్యాధునికంగా అభివృద్ధి చేశాం, నిరుపేదల సొంతింటి కల సాకారం చేసే విధంగా పట్టణ పరిధిలో 3లే అవుట్లలో ఇల్లు లేని పేదలకు 2250 మందికి ఉచి తంగా ఇళ్ల పట్టాలు అందజే శాం.. నాడు -నేడు ద్వారా ప్రభుత్వ పాఠశా లలను అభివృద్ధి చేశాం అన్నారు.నాకు ఓటేయండి మీకు మంచి చేస్తాను అని.. గత రాజకీయ పార్టీల నాయకుల మాదిరిగా కాకుండా నేను మీకు మంచి చేశాను, చేస్తూనే ఉంటాను.నేను మీకు మంచి చేశాను అని పూర్తిగా నమ్మితేనే నన్ను ఆశీర్వదించండి అని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్ర మంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూ రు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ ఆర్. సీతా రామాంజనేయులు (లాలుపురం రాము) గుడ్ ఫ్రైడే సందర్భం గా పర్వదినం జరుపుకుంటున్న క్రిస్టియన్‌లకు శుభా కాంక్షలు తెలియజేశారు. ఏసు క్రీస్తు సూ చించిన ప్రేమ, దయ, కరుణ, సోదర భావం ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని కోరారు. ఏసుక్రీస్తు త్యాగాన్ని, ధైర్యాన్ని ఈ సందర్భంగా రాము గుర్తు చేశారు.

# ఎన్నికల మార్గదర్శకాలకు లోబడి అభ్యర్థులు ఖర్చు పెట్టాలి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** సార్వ త్రిక ఎన్నికల్లో రాజకీయపార్టీలు, అ భ్యర్థుల ఖర్చులను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు సమర్థవంతంగా పనిచేస్తు సక్రమం గా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఎన్నికల ఎక్స్పెండి చర్ పై పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు నియమించిన అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు, అకౌంటింగ్ టీం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, వీడియో సర్వేలెన్స్ తదితర టీంలను సమన్వయం చేసుకుంటూ రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ప్రచార ఖర్చులను నమోదు చేయాలన్నారు. నిర్దేశిత ఫార్మేట్ లో నివేదికలను ప్రతిరోజు రిటర్నింగ్ అధికారికి, జిల్లా స్థాయిలోని ఎక్స్పెండిచర్ మానిటరింగ్ సెల్ కు అందించాలన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన ధరల ప్రకారం రాజకీయపార్టీలు, అభ్యర్థులు ప్రచారం లో వినియోగించే అన్ని రకాల వస్తువులకు ఖర్చులను నమోదు చేయాలన్నారు. అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు క్షేత్ర స్థాయిలో నిరంతరం పర్యటిస్తూ రాజకీయపార్టీలు చేస్తున్న ప్రతి ఖర్చును అకౌంటింగ్ టీం ద్వారా నమోదు చేయించాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, ఎక్స్పెండిచర్ కమిటీ నోడల్ అధికారి శివరామకృష్ణ, జిల్లా ఖజానా శాఖ డిప్యూటీ డైరక్టర్ రాజగోపాల్, గ్రీవెన్స్ రీడ్రెసెల్ కమిటీ కన్వినర్ హరిహరనాథ్, ఐటీ నోడల్ అధికారి రఘు, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు, అకౌంటింగ్ టీం అధికారులు పాల్గొన్నారు.



సహాయత ట్రస్ట్ ఆధ్వర్యంలో..

## నిత్యావసర సరుకుల పంపిణీ

**నందిగామ, మార్చి 28, మేజర్ న్యూస్:** మండలంలోని అడవిరావులపాడు గ్రామంలోని మసీదులో రంజాన్ మాసం సందర్భంగా ఫీడ్ ద హంగ్రీ ప్రోగ్రాం 2024 లో భాగంగా సహాయత ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర సరు కులను శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ చేతుల మీదగా పేద ముస్లిం కుటుంబాలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సహాయత ట్రస్ట్ నిర్వాహకులు మౌలానా ఇషాక్ సాహెబ్ ,షేక్ మిన్ హజ్, కంచికచర్ల మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ జానీ పాషా, షేక్ హమీద్, ఎంపీపీ ఆకుల రంగా, సురా కొండా, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమెరికాకు కెయూ విద్యార్థులు



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** కృష్ణా విశ్వ విద్యాలయం నుండి ఎంపిక చేసిన ఐదు గురు విద్యార్థులు ఉన్న త చదువులు నిమిత్తం అమెరికాకు వెళ్లనున్న ట్లు ఉపకులపతి ఆచా ర్య జి.జ్ఞానమణి ప్రకటించారు. గురువారం కెయూ ఇంజినీరింగ్ కళాశాల సీనియర్ విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడుతూ గత నెలలో అమెరి కాకు చెందిన సిలికానాంధ్ర విశ్వవిద్యాలయం తో అవగాహన ఒప్పందం చేసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. దానిలో భాగంగా ఆసక్తి కలిగిన ఐదుగురు విద్యార్థులకు అమెరికాలో ఎంఎస్ చదవడానికి అవసరమైన ట్యూ షన్ ఫీజు లేకుండా అడ్మిషన్ ఇవ్వడానికి సంసిద్ధత వ్యక్తం చేస్తూ మెయిల్ ద్వారా సమాచారం ఇచ్చారని హర్షం వ్యక్తం చేశారు. ఆసక్తి గల విద్యార్థులు తమ బయోడేటా తో ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ని సంప్రదించాలని సూచించారు. ప్రయాణ ఖర్చులు, ఇతర అవసరాలు విద్యార్థులు భరించ వలసి వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధా న ఆచార్యులు ఆచార్య సుందర కృష్ణ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సాంకేతిక విద్యను అభ్యసిస్తే విస్తృత ఉద్యోగ అవకాశాలు




**అవనిగడ్డ మేజర్ న్యూస్ :**సాంకేతిక విద్యను అభ్యసిస్తున్న యువతకు విస్తృత ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ఎల్.ఎన్.ఎస్ కార్పోరేట్ సర్వీసు ప్రైవేట్ లిమిటెడ్ ఎం.డి, చైర్మన్ ఎన్ మహ్మద్ అస్లాం అన్నారు. గురువారం దివి సీమ పాలిటెక్నిక్ కళాశాలలో ఎల్.ఎమ్.ఎస్ కార్పోరేట్ సర్విస్ ప్రైవేట్ లిమి టెడ్ ఆధ్వర్యంలో ప్రాంగణ నియామకాలకు ఇంటర్వూలు నిర్వహించారు. ఈ ఇంటర్వూలలో 50 మందికి పైగా యువతను సెలక్ట్ చేయగా తల్లిదం డ్రులు ఆలోచించి చెబుతామని అన్నట్లుగా కళాశాల ప్రిన్సిపాల్ వేణు ధీక్షిత్ లు చెప్పారు. ఈ సందర్భంగా మహ్మద్ ఇస్లాం మాట్లాడుతూ అత్యుత్తమ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించడమే ధ్యేయంగా యువత పురోగమించాలని అవకాశాలను అందుకుంటూ ఉన్నత స్థితికి చేరుకోవాలన్నారు.

## రాజకీయ పరిస్థితులపై చర్చ



అవనిగడ్డ మేజర్ న్యూస్ : జనసేన పార్టీ నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై చర్చించారు. గురువారం మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొనిదెల నాగబాబుతో సమా వేశం అయ్యారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ స్థితిగతులను గురించి చర్చించారు. ఈ చర్చలో పలు అంశాలను లేవనెత్తిన ట్లుగా గుడివాక తెలిపారు.

# నారా లోకేష్ కి ఎస్టీలు అండగా ఉంటాం



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : ఎస్టీలు నారా లోకేష్‌కు అండగా ఉంటామని మంగళ గిరి నియోజ కవర్గంలో నారా లోకేష్ గెలుపు ఖాయమని అధ్యక్షు లు ఇట్టా భాస్కర్ అన్నారు .గురువారం సాయం త్రం మండల పరిధిలోని. రేవేంద్రపాడు. గ్రామం లోని చెంచు కాలనీలో ఎస్టీ సెల్ మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు. ఇట్టా భాస్కర ఆధ్వర్యంలో ఎస్టీ సెల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో. ఇట్టా భాస్కర్ మాట్లాడుతూ 2014 నుండి 2024 వరకు రేవేంద్రపాడు చెంచు కాలనీలో ఎమ్మెల్యే ఆర్కే కనీసం రోడ్లు వేయలేదని అన్నారు .రెండుసార్లు ఆర్కే ని గెలిపిస్తే కనీసం కాలనీలో పర్యటించలేదని అన్నారు. కనీసం వీధిలైట్లు వేయించలేదని కమిటీ హాలు నిర్మించలేదని భాస్కర్ అన్నారు. చెంచు కాలనీల సమస్యలు పరిష్కారం కావాలంటే మంగళగిరిలో. తెలుగు దేశం బిజెపి జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి నారా లోకేష్ ను గెలిపించాలని భాస్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ నియోజ కవర్గం గుంటూరు పార్లమెంట్ ఎస్టీ సెల్ అధికార ప్రతినిధి. ఇ ట్టా ప్రసాద్, గరిక శీను ,ఎంపీటీసీ నాయకులు కొప్పుల మధు, కె. దుర్గారావు ,కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మానవాళిలో శాంతి, సమాధానం సమభావం పెంపొందించేందుకు రన్ ఫర్ జీసస్ కార్యక్రమం

గుంటూరు, మేజర్ న్యూస్ : క్రీస్తు పునర్ధాన దినాన్ని పురస్కరించుకొని మానవాళి శాంతి సమాధానం సుఖ సంతోషాలతో మనుగడ సాగించాలనే ఉద్దేశంతో ఆరాధన క్రిస్టియన్ టీవీ ఛానల్ ప్రోత్సాహంతో దేశవ్యాప్తంగా ఈనెల 30వ తేదీన శనివారం ఉదయం 5 గంటల నుండి 9 గంటల వరకు నిర్వహించే రన్ ఫర్ జీసస్ కార్యక్రమం గుంటూరు పట్టణంలో నిర్వహిస్తున్నట్లు రన్ ఫర్ జీసస్ కోఆర్డినేటర్ సెయింట్ మాథ్యూస్ వెస్ట్ పారిస్ పాస్టర్ రేవ. జి సతీష్ బాబు తెలియజేశారు. గురువారం గుంటూరులోని వెస్ట్ పారిష్ చర్చ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ క్రైస్తవ సంఘాల మధ్య ఐక్యత, క్రైస్తవ యువత మధ్య సమన్వయం, ప్రజలందరి మధ్య సమభావం పెంపొందించాలనే లక్ష్యంతో సమస్త మానవాళి శాంతి మార్గంలో



నడవాలని దేవుడు చెప్పిన బైబిల్ వాక్యానుసారం నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించాలని క్రీస్తు ప్రేమను సమస్త మానవాళికి తెలియజేయాలనే ఉద్దేశంతో క్రీస్తు పునర్ధానాన్ని పురస్కరించుకొని శనివారం ఉదయం 5 గంటలకు గుంటూరు హిందూ కాలేజ్ కూడలి వద్ద ఉన్న వెస్ట్ పారిస్ చర్చి నుండి రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఉదయం 5 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం నగరంపాలెం, కలెక్టరేట్, కంకరగుంట ఫ్లైఓవర్, ఎన్టీఆర్ స్టేడియం, లక్ష్మీపురం, లాడ్జి సెంటర్, నార్త్ పారిష్, చర్చ్ దగ్గర ముగిస్తుంది అని తెలిపారు. పట్టణంలోని అన్ని క్రైస్తవ సంఘాలు, క్రైస్తవ సంస్థలు, ప్రజలు సంఘుస్తులు, విశ్వాసులు వేలాదిగా తరలివచ్చి ప్రపంచ శాంతి కోసం మానవాళి సమభావన కోసం నిర్వహించే ఈ రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జి సతీష్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఎల్.సి సినడ్ బిషప్ రైట్ రేవ ఎస్.జె.బాబురావు, బొలేద్దు మాథ్యూస్, కే నిరంజన్, బెంజిమెన్ ఫ్రాంక్లిన్, నెల్సన్, జాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంల వినియోగంపై అవగాహన కలిగి ఉండాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : సార్వత్రిక ఎన్నికల్లో ఈవిఎంల వినియోగం పై ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు సమగ్ర అవగాహన కల్గి ఉండాలని, అందుకు తగిన శిక్షణ అందిస్తామని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) కీర్తి చేకూరి తెలిపారు. గురువారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో సెక్టోరల్, రూట్ అధికారులు, ఇంజినీరింగ్ అధికా రులకు ఈవి ఎంల నిర్వహ ణపై డెమో ఈవిఎంల ద్వారా శిక్షణా కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కమిష నర్, ఆర్ఓ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో వినియోగించే ఈవిఎంలు, వివి ప్యాట్ ల పని తీరుపై సెక్టోరల్, రూట్ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు సమగ్ర అవగాహన కల్గి ఉండాల న్నారు. మాస్టర్ ట్రైనర్ల ద్వారా జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రత్యేక శిక్షణ అందిస్తామని తెలిపారు. ఎన్నికల రోజు ఈవిఎంల్లో ఏ సమస్య ఎదురైనా తక్షణం పరిష్కారం చేసేలా శిక్షణ పొందాలని, జిఎంసి ఇంజినీరింగ్ అధికారు లు కూడా తగిన శిక్షణ తీసుకోవాలన్నారు. అలాగే ఎన్నికల విధులు కేటాయించబడిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈవిఎంల పనితీరుతో పాటుగా ఎన్నికల నిర్వహణలో అవసరమయ్యే పిఓ డైరీ, 17సి, వివిధ రకాల ఫారాల గూర్చి సమగ్రంగా తెలుసుకొని ఉండాలని పేర్కొన్నారు. సెక్టోరల్, రూట్ అధికారులకు క్షేత్ర స్థాయిలో పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు, పోలింగ్ రోజు బ్యారీగేట్లను ఇంజినీరింగ్ అధికారులు ఏర్పాటు చేస్తారని, పోలింగ్ కేంద్రం పరిధిలో ఓట్ల వివరాలపై బిఎల్ఓలు సహకరిస్తారన్నారు. ఎన్నికల సరళిలో ఏ విధమైన చిన్నపొరపాటుకు తావివ్వడానికి వీలులేదు, విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. శిక్షణలో ఏఆర్ఓలు సునీల్, భీమరాజు, సెక్టోరల్ అధికారి శ్రీధర్, మేనేజర్ ఎస్.ఎన్.ప్రసాద్, సెక్టోరల్, రూట్ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# వజ్జా మధుసూధనరావుకు సత్కారం

గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాల యం అన్నమయ్య కళావేదికపై కళావిపంచి, ఆరాధన ఆర్ట్స్ అకాడమీ, నటరత్న యన్.టి.ఆర్. కళాపరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని పురస్కరించుకొని కె.సి.పి. సిమెంట్ లిమిటెడ్ ఉపాధ్యక్షులు వజ్జా మధుసూధనరావు సత్కార సభ జరిగింది. సభకు రామరాజు ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు, అతిధులుగా నటరత్న యన్.టి.ఆర్ కళాపరిషత్ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, డాక్టర్ రాము కందుల, డాక్టర్ శరత్‌చంద్రకుమార్, డాక్టర్ శివాజి పాటిబండ్ల, విద్యావేత్త నూతలపాటి తిరుపతయ్య,



వల్లూరి సంజయ్, రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మి, ఆలయ కమిటి ఉపాధ్యక్షులు లంకా విజయబాబు, కళావిపంచి అధ్యక్షుడు బొప్పన నరసింహారావు, రంగస్థల నటులు, దర్శకులు నడింపల్లి వెంకటేశ్వ రరావు, జి. మల్లికార్జునరావు తదితరులు పాల్గొని వజ్జా మధుసూధనరావును వై.కె. నాగేశ్వరరావు స్మారక పురస్కారంతో ఘనంగా సత్కరించారు. సభానంతరం ఆరా ధన ఆర్ట్స్ అకాడమి వారిచే ఆకు రాతి శిల్ప రచనకు, జి.వి. మనో హర్ దర్శకత్వం వహించిన క్షేత్రం నాటిక, అమృతలహరి థియేటర్స్ వెల్ఫేర్ సొసైటి వారిచే ఆల రచన కు, ఎల్.వి. భూషణ్ దర్శకత్వం వహించిన కౌసల్య–సుప్రజా నాటిక లను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో సయ్యద్ జానిభాషా, డి. తిరుమ లేశ్వరరావు, మధుసూధనరావు, జి.వి.జి. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అవసరమైన ఈవీఎంలు రేపు గుంటూరుకు రాక

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఎన్నికల సంఘం గుంటూరు నగరపాలక సంస్థకు కేటాయించిన ఈవిఎంల్లో కొన్నింటిని గత ఏడాది పల్నాడు, బాపట్ల జిల్లాలకు ఇచ్చామని, ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో గుంటూరుకి అవసరమున్నందున వాటిని తిరిగి ఆయా జిల్లా అధికారులు శనివారం అందించనున్నారని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్, ఆర్ఓ మాట్లాడుతూ గత ఏడాది మే నెలలో రాష్ట్ర ఎన్నికల సంఘం, గుంటూరు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వార్ల అనుమతితో గుంటూరు నగరపాలక సంస్థకు ఎన్నికల సంఘం కేటాయించిన ఈవిఎంల్లో 100 పర్చూరు మండలానికి అక్కడ జడ్పీటీసీ ఎన్నికల అవసరాల కోసం పంపడం జరిగిందని తెలిపారు. కేటాయించిన 100 ఈవిఎం లు వారికి ప్రస్తుతం అవసరం లేనందున వాటిని తిరిగి గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కి ఇచ్చుటకు రాష్ట్ర ఎన్నికల సంఘం అమోధించినందున శనివారం మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు పరిధిలో గల ఈవిఎంల గోడౌన్ నందు భద్రపరుచుటకు గుర్తింపు పొందిన రాష్ట్ర, జాతీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# వాటర్ ఇవ్వలేని వైసిపి గంజాయి సరఫరా

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : వైసీపీ వైఫల్యాలపై డాక్టర్ పెమ్మసాని నిరసన గళం 'ప్రస్తుత ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోయి ఉన్నారు. జగన్ ప్రభుత్వం మంచినీళ్లు కూడా దొరక్క బాధపడుతున్న ప్రాంతాల్లో అభివృద్ధి చేయకపోగా గంజాయి సరఫరా చేస్తుంది.' అని గుంటూరు పార్లమెంటు టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ విమర్శించారు. తెనాలిలోని కొత్తపేటలో పార్లమెంటరీ టిడిపి కార్యాలయాన్ని డాక్టర్ పెమ్మసాని, తెనాలి నియోజవర్గ కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ తో కలిసి గురువారం ప్రారంభించారు. అనంతరం పెమ్మసాని మాట్లాడుతూ యువతను గంజాయి, కల్తీ మద్యం మత్తులో ఉంచుతూ ఈ ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుందని తెలిపారు. రూ. 70 వేల కోట్లతో ఇరిగేషన్ ప్రాజెక్టులపై అప్పట్లో టిడిపి దృష్టి పెట్టిందని, ఆ ఫలితంగానే పట్టిసీమ ప్రాజెక్టు నేటి గుంటూరు జిల్లా రైతాంగానికి ఉపయోగపడుతుందని వివరించారు. ప్రజా సమస్యలు, కష్టాలను చూసి టిడిపి ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు 'సూపర్ సిక్స్' ప్రవేశపెట్టారని పెమ్మసాని చెబుతూ...నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చేలోపు నిరుద్యోగ భృతి దీపం పథకం కింద ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు. అన్నదాత పథకం కింద రూ 20 వేలు. ఆడబిడ్డ పథకం కింద రూ. 1500 లు. అలాగే 50 ఏళ్లు దాటిన బీసీ మహిళలకు పెన్షన్. ఇంట్లో చదువుకునే పిల్లలకు, తల్లికి వందనం పథకం కింద రూ. 15 వేలు. కలలకు రెక్కలు పథకం కింద వడ్డీ లేని రుణాలు. వంటి పథకాలతో సుభిక్షమైన పాలనకు టిడిపి, జనసేన, బీజేపీ ముందుకు వస్తున్నాయని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజల ఆలోచనలు అటు ఇటు అయితే వ్యవస్థలు నిర్వీర్యం అవుతాయని, ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. అనంతరం నాదెండ్ల మాట్లాడుతూ ప్రజలకు మరింత దగ్గరయ్యే విధంగా స్థానికంగా పార్టీ కార్యాలయాన్ని పెమ్మసాని గారు ప్రారంభించడం ఆనందదాయకం అన్నారు. పెమ్మసాని, తాను కలిసి వీలైనన్ని నిధులు సేకరించి నియోజకవర్గంను అభివృద్ధి దిశగా నడిపిస్తామని తెలిపారు. అన్నదాత పథకం కింద రైతులతో పాటు కౌలు రైతుకు కూడా రు. 20 వేలు వర్తించేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు అన్నాబత్తుని జయలక్ష్మి, తదితర టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# నేడు గుమ్మడి గోపాలకృష్ణకు సత్కారం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృం దావన్ గార్డెన్స్ శ్రీ వేంక టేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై రామరాజు ఫౌండేషన్, యువ కళావాహిని సంయుక్త ఆధ్వ ర్యంలో సారిపల్లి కొండలరా వు సారధ్యంలో శుక్రవారం ప్రముఖ రంగస్థల నటుడు గుమ్మడి గోపాలకృష్ణను సత్కరించనున్నట్లు నిర్వహకులు డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు తెలిపారు.

# రేపు లంకా సూర్యనారాయణకు ధర్మజ్యోతి పురస్కార ప్రధానం

గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై స్వధర్మ సేవాసంస్థ ఆధ్వర్యంలో శనివారం అన్నమయ్య గ్రంథాలయం వ్యవస్థాపకులు లంకా సూర్యనారాయణను ధర్మజ్యోతి పురస్కారంతో సత్కరించనున్నట్లు సంస్థ అధ్యక్షులు కొర్రపాటి రామారావు తెలిపారు.